RNI: APTEL/25/42169

మనసులో మాట

KANCHARLA

నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం.. సంచలన తెలుగు దిన పత్రిక

ఉత్తరాంధ్ర

శ్రీకాకుళం | విజయనగరం | విశాఖపట్నం

ఆదివారం 19 - 04 - 2026 పేజీలు : 16

# 27న ఏయూ శతాబ్ది ఉత్సవ ముగింపు వేడుకలకు ఉపరాష్ట్రపతి హాజరు

- గవర్నర్, సీఎం, డిప్యూటీ సీఎం, ఐటీ శాఖ మంత్రి, సచిన్ తెండూల్కర్ రాక
- సమగ్ర ఏర్పాట్లు సమీక్షించిన జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్
- ఏయూ, జిల్లా అధికారులు సమన్వయంతో పని చేయాలి

10వ పేజీలో



# అనకాపల్లిలో మెగా సోలార్ ప్రాజెక్టుకు శ్రీకారం

## 23న సీఎం చేతుల మీదుగా భూమి పూజ

**రాంబిల్లి , ఏప్రిల్ 18 (మనసు లో మాట) :** అనకాపల్లి జిల్లాలో ప్రతిష్టాత్మక సౌర విద్యుత్ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టేందుకు ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. రాంబిల్లి మండలం జ్ చింతువా గజ రెడ్డిపాలెం, వెంకయ్య పాలెం గ్రామాలలో 135 ఎకరాల విస్తీర్ణం లో రూ. 3,000 కోట్లకు పైగా వ్యయంతో ఏర్పడనున్న ఈ భారీ ప్రాజెక్టుకు 23వ తేదీన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా భూమి పూజ జరగనుంది. ఈ నేపథ్యంలో జిల్లా యంత్రాంగం ఏర్పాట్లను యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తోంది. జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ పర్యవేక్షణలో అన్ని శాఖల అధికారు లు సమన్వయంతో ఏర్పాట్లను ముమ్మరం చేశారు. ప్రాజెక్టు స్థలాన్ని స్వయంగా పరిశీలించిన కలెక్టర్, అవసరమైన సౌకర్యాలపై సూచనలు జారీ చేసి, కార్యక్రమం నిరాఘా టంగా జరిగేలా చర్యలు తీసుకో వాలని ఆదేశించారు. ఈ కార్యక్రమా నికి సుమారు 15 వేల మంది



హాజరుకానున్న నేపథ్యంలో భద్రత, రవాణా, విద్యుత్, తాగునీరు వంటి అన్ని ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ, ఈ సౌర విద్యుత్ ప్రాజెక్టు జిల్లాకు మైలురాయిగా నిలుస్తుందని, గ్రీన్ ఎనర్జీ రంగంలో అభివృద్ధికి దోహదపడటంతో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. పరిశ్రమల అభివృద్ధి ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపిరి వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. పోలీస్, రవాణా, విద్యుత్, పంచాయతీరాజ్ తదితర శాఖలు సమన్వయంతో ప్రత్యేక చర్యలు తీసుకుంటూ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కృషి చేస్తున్నాయి. అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు సమిష్టిగా పని చేస్తుండటంతో ఈ కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధమవుతున్నాయి

# గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం : హోంమంత్రి



**ఎస్. రాయవరం , ఏప్రిల్ 18 (మనసులో మాట) :** గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం అని రాష్ట్ర హోం మరియు విపత్తు నిర్వహణాశాఖ మంత్రి వంగలపూడిఅనిత అన్నారు. శనివారం ఎస్. రాయవరం మండలం పెనుగొల్లు ప్రాథమిక ఆరోగ్యం కేంద్రంలో రూ. 54.70 లక్షలు 15 వ అర్ధికసంఘం నిధులుతో నిర్మించనున్న పబ్లిక్ హెల్త్ యూనిట్ కు మంత్రి అనిత శంఖుస్థాపన చేసారు. అనంతరం శిలాఫలకాన్ని అవిష్కరిం చారు. ఈ సందర్భంగా మంత్రి అని త మాట్లాడుతూ ఆధునిక సౌకర్యా లుతో కూడిన యూనిట్ నిర్మాణం తో ఈప్రాంత ప్రజలకుమెరుగైన ఆరోగ్య సదుపాయాలు అందుతా యన్నారు. ఆరోగ్యవంత మైన ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యం అన్నారు. పాయకరావుపేట నియోజకవర్గం అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి నిరంతరం కృషిచేస్తున్న ట్లు అనిత తెలిపారు. ఈ కార్యక్రమం లోపాయకరావుపేట నియోజకవర్గ కూటమి నేతలుతోపాటు పిహెచ్ సి వైద్యసిబ్బంది, స్థానిక కూటమి నేతలు పాల్గొన్నారు. పిహెచ్ సి వైద్యాధికారి అధ్వర్యంలో సిబ్బంది మంత్రిఅనిత కు ఘనస్వాగతంపలికారు.

### రైల్వేస్టేషన్లో థర్డ్ ప్లాట్ ఫారం పై ఫుట్ ఓవర్ బ్రిడ్జి కూలి ఇద్దరికీ గాయాలు

**అనకావల్లి టౌన్ , ఏప్రిల్ 18 (మనసులో మాట) :** రైల్వే స్టేషన్ లో నిర్మాణంలో ఉన్న ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ కూలి పోయి ఇద్దరికి గాయాలు అయ్యాయి. ఆధునికరణ పనుల్లో భాగంగా ఫోటో బ్రిడ్జిలు నిర్మాణం చేపడుతున్న క్రమంలో ఒకసారిగా ఫుట్ ఓవర్ బ్రిడ్జి కూలిపోవడంతో ముల్లేటి కోటేశ్వరరావు, వాసు లకు గాయాలు అవ్వగానే అనకాపల్లి ఎన్టీఆర్ హాస్పిటల్ కి తరలించారు. రైల్వే సిబ్బంది రైలు రాకపోకలకు అంతరాయం కలగకుండా అడ్డుగా పడిన ఐరన్ భీమ్స్ ను తొలగించారు. అంతవరకు కోణార్క్,సింహాద్రి రాజమండ్రి ప్యాసింజర్ ట్రైన్లను మొదటి ప్లాట్ఫారం కు మళ్ళించారు. ప్రమాదం జరగడానికి కారణం అడ్డుగా వేసిన 7 ఫ్రేమ్స్ వెల్డింగ్ అవ్వగా మరో 4భీమ్స్ స్లిప్ ఐ పడిపోవడం తో పైన పనిచేస్తున్న గాజువాక కు చెందిన ఇద్దరికి గాయాలు అయ్యాయి. అదృష్టవశాత్తూ ఏ ట్రైన్ అప్పుడు రాకపోవడం,బ్రిడ్జి కింద ఎవరు లేకపోవడం తో పెను ప్రమాదం తప్పింది.

# జనభా లెక్కలు కార్యక్రమం లో సులభంగా వ్యక్తిగత వివరాలు నమోదుకు అవకాశం

## ప్రక్రియ కోసం అందుబాటులో ప్రత్యేకమైన వెబ్ సైటు : అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ



**అనకావల్లి ప్రతినిధి ,ఏప్రిల్ 18 (మనసులో మాట) :** జనాభా లెక్కలు కోసం ప్రత్యేక మైన వెబ్ సైట్ సౌక ర్యం ప్రభుత్వం కల్పించిదని, దానిని ప్రతి ఒక్కరు సద్వి నియోగం చేసుకోవాలని మాజీ మంత్రి, అనకాపల్లి శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ అన్నారు. స్థానిక రింగ్ రోడ్డు లోని జనసేన పార్టీ కార్యాలయం లో శనివారం జనాభా లెక్కల కార్యక్రమం పై ఆదికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామకృష్ణ మాట్లాడుతూ భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయ కత్వంలో జనాభా లెక్కలు ప్రక్రియ ఈనెల 16 నుంచి 30 వ తేదీ వరకు జరుగుతుందన్నారు. సులభంగా స్వతం త్రంగా వ్యక్తిగత వివరాలు పొందుపరచుకోవచ్చన్నారు. అందుకు ప్రభుత్వం వెబ్ సైట్ ఇవ్వడం జరిగిందన్నారు. ఆ వెబ్ సైట్ అందరికీ అందుబాటులో ఉంటుందన్నారు. అందువల్ల స్వతంత్రంగా నమోదు చేసుకోవాలని కోరారు. ఈ విధంగా అందరూ నమోదు చేసుకుంటే దేశంలో నిర్దిష్టమైన లెక్కలు తయారవడానికి అవ కాశం ఉంటుం దన్నారు. దీంతో దేశ అభివృద్ధికి దోహద పడే విధంగా అందరూ కూడా సహక రించాలని కోరారు .

దీనిలో ఎటువంటి అను మానాలకు తావులేదని, కేవలం జనాభా లెక్కలు కోసమేనని ఆయన అన్నారు. అనంతరం జనాభా లెక్కల పత్రిక ను శాసన సభ్యులు రామకృష్ణ ఆవిష్కరిం చారు. ఈ కార్య క్రమంలో అనకాపల్లి జోనల్ కమిషనర్ చక్రవర్తి, జనాభా లెక్కల అధికారులు పాల్గొన్నారు.

# జనగణన పై అవగాహన కలిగి ఉండాలి

- స్వీయ-గణన ఏప్రిల్ 30 వరకు
- మే నాటికి ఎన్యూమరేషన్ పూర్తి చేయాలి
- దేశానికి స్వీయ జనగణన అవసరం
- జిల్లా కలెక్టర్, ముఖ్య జనగణన అధికారి స్వప్నిల్ దినకర్ పుండ్కర్

**శ్రీకాకుళం , ఏప్రిల్ 18 (మనసులో మాట) :** జనగణన పై అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్, ముఖ్య జనగణన అధికారి స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పిలుపునిచ్చారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో అధికారులు, ఉద్యోగులతో ఆయన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వీయ-గణన ఏప్రిల్ 16 నుండి 30 వరకు ఉంటుందన్నారు. దేశానికి స్వీయ గణన ఎంతో అవసరమన్నారు. మొబైల్ ఏప్ (టెక్నాలజీ) వాడుకొనే జనగణనాన్ని ముందుకు తీసుకువెలతామన్నారు. ప్రతీ ఇంటి నుండి జనగణన ఉండాలన్నారు. ప్రతీ ప్రభుత్వ కార్యాల యాల నుండి వారి వారి కుటుంబాలన్నీ నమోదు చేసుకోవాలన్నారు. ఇతరులకూ అవగాహన కల్పించా లని వివరించారు. ప్రతీ ఇంటికి మెసేజ్ పంపినట్లు పేర్కొన్నారు. ప్రతీ ఒక్కరూ వెబ్ సైట్ https://



se.census.gov.in/ లోకి వెళ్లి వారి జనగణన నవెూదు చేసుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ జనగణన దేశాభి వృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుం దన్నారు. భారత జనాభా లెక్కల సేకరణలో భాగంగా, ఈసారి ప్రజలు తమ వివరాలను స్వయంగా ఆన్‌లైన్‌లో (Self-Enumeration) నవెూదు చేసుకునే సువర్ణ అవకాశం కల్పి ంచినట్లు పేర్కొన్నారు. జనగణన లో

4వ పేజీలో



## మహిళల రక్షణకు ఉన్న చట్టాలపై అవగాహన సదస్సు




**కురుపాం , ఏప్రిల్ 18 (మనసులో మాట) :** కురుపాం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకుల పాఠశాల మరియు బాలికల కళాశాలలో శనివారం మహిళా చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించబడిందని ఎస్.ఐ పి.నారాయణ రావు తెలిపారు. ఈ కార్యక్రమం ఎల్విన్ పేట సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. హరి ఆధ్వర్యంలో జరిగింది. ఈ అవగాహన కార్యక్రమంలో భాగంగా మహిళలపై జరిగే నేరాలు, పోక్సో చట్టం,గృహ హింస, సైబర్ నేరాలు మరియు అత్యవసర సహాయ నంబర్లు వంటి అంశాలపై విద్యార్థినులకు వివరంగా అవగాహన కల్పించబడింది. అలాగే మహిళల భద్రత కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, పోలీస్ శాఖ అందిస్తున్న సేవల గురించి కూడా తెలియజేయబడింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది మరియు విద్యార్థులు, ఏపీ మోడల్ స్కూల్ సిబ్బంది మరియు విద్యార్థులు , ఐసిడిఎస్ సిబ్బంది తో పాటు. గ్రామ పెద్దలు కలిశెట్టి కొండయ్య , కోలా రంజిత్ హాజరై కార్యక్రమానికి మద్దతు తెలిపారని అన్నారు. పోలీస్ అధికారులు విద్యార్థినులకు చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని, ఏదైనా అన్యాయం జరిగితే భయపడకుండా వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థినుల్లో న్యాయ అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా ఉందని తెలిపారు.

## సోంపేటలో 20న జాబ్ మేళా

**శ్రీకాకుళం , ఏప్రిల్ 18 (మనసులో మాట) :** శ్రీకాకుళం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సీడాప్ ఆధ్వర్యంలో ఈ నెల 20న సోంపేట లోని వెలుగు కార్యాలయంలో (ఎంపీడీవో ఆఫీస్ వెనుక) భారీ జాబ్ మేళా నిర్వహించనున్నారు. అపిటోరియా ఫార్మా, డెక్కన్ కెమికల్స్, స్నైడర్, స్టెల్లాంటిస్ వంటి ప్రముఖ కంపెనీల్లో ఉద్యోగాల కోసం ఈ ఎంపికలు జరుగుతాయి. ఇంటర్, డిగ్రీ, ఐటీఐ, డిప్లొమా విద్యార్హతలు కలిగిన పురుష అభ్యర్థులు ఈ మేళాకు అర్హులు. ఎంపికైన వారికి నెలకు రూ. 14,500 నుండి రూ. 22,500ల వరకు వేతనం లభిస్తుందని జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ పి. కిరణ్ కుమార్ తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటా, ఆధార్ కార్డు, విద్యార్హత పత్రాల జిరాక్స్ కాపీలు, రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలతో ఉదయం 9:30 గంటలకు నేరుగా హాజరు కావాలని డిఆర్డిఏ పిడి కిరణ్ కుమార్ కోరారు.

## రాజ్యసభ డిప్యూటీ చైర్మన్‌కు ఏపీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు అభినందనలు



**నర్సీపట్నం , ఏప్రిల్ 18 (మనసులో మాట)** : రాజ్యసభ డిప్యూటీ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన హరివంశ్ నారాయణ్ సింగ్ కి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ మేరకు శనివారం ఆయనకు ఒక లేఖ రాశారు. భారత రాష్ట్రపతి ద్వారా రాజ్యసభకు నామినేట్ కావడంతో పాటు, డిప్యూటీ చైర్మన్‌గా వరుసగా రెండోసారి బాధ్యతలు చేపట్టడం పట్ల అయ్యన్నపాత్రుడు సంతోషం వ్యక్తం చేశారు. హరివంశ్ నారాయణ్ సింగ్ నాయకత్వం, అనుభవం మరియు పార్లమెంటరీ ప్రజాస్వామ్య విలువల పట్ల ఆయనకున్న నిబద్ధతకు ఈ ఎన్నిక ఒక నిదర్శనమని స్పీకర్ కొనియాడారు. భవిష్య త్తులోనూ ఆయన తన బాధ్యతలను విజయవంతంగా నిర్వహించాలని ఆకాంక్షిస్తూ అయ్యన్నపాత్రుడు తన శుభాకాంక్షలు అందజేశారు.

# మహిళా సాధికారత కేవలం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికే సాధ్యం

### మహిళా సాధికారతకు నిలువెత్తు రూపం.. మన జగనన్న : మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి

**శ్రీకాకుళం , ఏప్రిల్ 18 (మనసులో మాట)** : మహిళా పక్షపాతిగా, వారి ఆర్థిక స్వావలంబన మరియు సామాజిక గౌరవం కోసం నిరంతరం తపించే ఏకైక నాయకుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని వైఎస్ఆర్సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే శ్రీమతి రెడ్డి శాంతి స్పష్టం చేశారు. గత ఐదేళ్ల జగన్ పాలనలో మహిళల ఆర్థిక స్థితిగతులు పూర్తిగా మారిపోయాయి. వైఎస్ ఆర్ ఆసరా, చేయూత, సున్నా వడ్డీ వంటి పథకాల ద్వారా అక్కచెల్లెమ్మల చేతుల్లోకి నేరుగా నగదు చేరడం వల్ల వారు నేడు సొంతంగా వ్యాపారాలు చేసుకుంటూ ఆర్థికంగా నిలబడ్డారు. నామినేటెడ్ పదవుల్లోనూ, పదవుల కేటాయింపులోనూ మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించి, రాజకీయంగా మహిళలను జగన్ గారు ఉన్నత స్థానాల్లో నిలబెట్టారు. ఇది కేవలం మాటలకే పరిమితం కాకుండా చేతల్లో చూపించిన ఘనత ఆయనది. అమ్మ ఒడి, విద్యా దీవెన, వసతి దీవెన వంటి పథకాల ద్వారా పిల్లల చదువుల భారాన్ని తల్లుల భుజాల మీద నుంచి దించి, వారిని ఆత్మగౌరవంతో జీవించేలా చేశారు. ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ కూడా మహిళల పేరు మీదనే చేసి, రాష్ట్రంలోని ప్రతి అక్కచెల్లెమ్మకు ఇంటి యజమాని హోదాను కల్పించారు. వైఎస్




జగన్మోహన్ రెడ్డి పాలనలో మహిళా సాధికారత మరియు సంక్షేమం కోసం నవరత్నాలు పథకాల ద్వారా అనేక కీలక పథకాలను అమలు చేశారు. జగనన్న అమ్మ ఒడితో తమ పిల్లలను బడికి పంపే ప్రతి తల్లికి ఆర్థిక చేయూతనిచ్చే అద్భుతమైన పథకం. తల్లులు తమ పిల్లలను ఆర్థిక ఇబ్బందుల వల్ల చదువు మాన్పించకుండా ప్రోత్సహించారు. వైఎస్సార్ ఆసరాతో డ్వాక్రా మహిళల పేరుతో ఉన్న బ్యాంకు అప్పులను ప్రభుత్వం నాలుగు విడతల్లో నేరుగా వారి ఖాతాల్లో జమ చేసింది. సుమారు 80 లక్షల మంది మహిళలకు ఈ పథకం ద్వారా రుణ విముక్తి కలిగింది. వైఎస్సార్ సున్నా వడ్డీతో పొదుపు సంఘాల మహిళలు తీసుకున్న రుణాలపై వడ్డీ భారాన్ని తగ్గించే పథకం ద్వారా సకాలంలో రుణాలు చెల్లించే మహిళా సంఘాల వడ్డీ మొత్తాన్ని ప్రభుత్వమే భరించింది. వైఎస్సార్ చేయూతతో ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనార్టీ వర్గాలకు చెందిన 45 నుండి 60 ఏళ్ల లోపు మహిళలకు ఆర్థిక స్వయంప్రతిపత్తి కల్పించారు. ఈ నిధులతో మహిళలు చిన్నపాటి వ్యాపారాలు (కిరాణా కొట్లు, పాడి పరిశ్రమ మొదలైనవి) చేసుకునేలా ప్రోత్సాహం కల్పించారు. వైఎస్సార్ కాపు నేస్తం ఽ ఈబీసీ నేస్తంతో కాపు, బలిజ, తెలగ, ఒంటరి కులాలతో పాటు అగ్రవర్ణ పేదమహిళల కోసం ప్రత్యేక పథకాలు అందించారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 30 లక్షలకు పైగా ఇళ్ల పట్టాలను మహిళల పేరు మీదనే రిజిస్ట్రేషన్ చేసి పంపిణీ చేశారు. మహిళల రక్షణ కోసం 'దిశా' పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేసి, ఆపదలో ఉన్న మహిళలకు తక్షణ సాయం అందించేలా దిశా యాప్‌ను అందుబాటులోకి తెచ్చారు. మహిళా సాధికారతకు జగన్ మోహన్ రెడ్డి ఒక కొత్త అర్థాన్ని ఇచ్చారు. మహిళల సంక్షేమమే ధ్యేయంగా సాగుతున్న జగన్ నాయకత్వం రాష్ట్రానికి ఎంతో అవసరమని, మహిళా లోకమంతా ఆయన వెంటే ఉంటుందని రెడ్డి శాంతి ధీమా వ్యక్తం చేశారు.

# భోగాపురం విమానాశ్రయంలో జిల్లా టాక్సీ డ్రైవర్లకి ఉపాధి కల్పించండి : భీశెట్టి

**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 18** :::జిల్లా లో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభం నుండి జిల్లా లోని అపార అనుభవం కలిగిన టాక్సి డ్రైవర్, ఓనర్ల సేవలను విమానాశ్రయ నిర్వహణ యాజమాన్యం ఉపయోగించుకోవాలని లోక్ సత్తా రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కె.ఎల్. పురం యూత్ హాస్టల్లో జరిగిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ 2,750 ఎకరాల్లో 4,500 కోట్ల రూపాయలతో అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మితమై త్వరలో ప్రారంభం కానున్న భోగాపురం విమానాశ్రయంలోప్రస్తుతం ఒక్క ఏడాదికి 60 లక్షల మంది ప్రయాణం చేసే అవకాశం ఉన్నట్టు ప్రభుత్వం ప్రకటించిందని విజయనగరం నుండి అటు భువనేశ్వర్,ఇటు నర్సీపట్నం వరకూ ప్రయాణాలు ఉంటాయని విజయనగరం జిల్లా లో అపార అనుభవం కలిగిన డ్రైవర్లు ఉన్నారని ఎయిర్పోర్ట్ అధికారులు అవకాశం ఇస్తే ఎక్కడికక్కడ ట్రావెల్స్ ఏర్పాటు చేసుకోవడానికి మంచి సేవలు అందించడానికి యువత సిద్ధమని భీశెట్టి ప్రకటించారు ,విమానాశ్రయం కోసం భూములు ఇచ్చిన వారికి తొలిప్రాధాన్యత



ఇచ్చి తదుపరి జిల్లా లోని యువతకు ఉపాధి అవకాశాలు ఇవ్వాలని డిమాండ్ చేసారు అధికారులు, ఎమ్మెల్యేలు మంత్రులు ఉపాధి అంశాలు సీరియస్ గా తీసుకోకపోతే జిల్లా యువత నష్టపోతుందని జిల్లా పౌర వేదిక నుండి త్వరలో అన్ని నియోజకవర్గాల్లో సదస్సులు నిర్వహించి ప్రభుత్వం పై వత్తిడి తీసుకు వస్తామని అయన అన్నారు ఈ సమావేశంలో పౌర వేదిక వర్కింగ్ ప్రెసిడెంట్ పిడకల ప్రభాకరరావు, టాక్షి ఓనర్ అసోసియేషన్ ప్రతినిధులు శరత్,రామకృష్ణ, శ్రీనివాస్, అప్పారావు, అజయ్,ఇప్పలవలస గోపి తదితరులు పాల్గొన్నారు

# పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలి : కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి

**పార్వతీపురం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 18 :** పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. పచ్చదనం పెంపొందించడమే లక్ష్యంగా కలెక్టరేట్ ప్రాంగణంలో స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర (శాస) కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం ఆయన మొక్కలకు నీరు పోసి, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మారుతున్న వాతావరణ పరిస్థితుల్లో భావితరాలకు స్వచ్ఛమైన గాలిని అందించాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని, నాటిన ప్రతి మొక్కను సంరక్షించే బాధ్యతను తీసుకోవాలని పిలుపునిచ్చారు. పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉంచుతూ, పచ్చదనంతో కూడిన ఆరోగ్యకరమైన వాతావరణాన్ని నిర్మించడమే ఈ 'శాస' కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖాధికారి వై. నాగేశ్వరరావు కలెక్టరేట్ సిబ్బంది, సెక్షన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# రికార్డుల ప్రక్షాళనే ధ్యేయం

**- క్షేత్రస్థాయిలో కలెక్టర్ 'ఆపరేషన్ వెరిఫికేషన్'**
**- రైతు వాకిట కూర్చుని రికార్డుల తనిఖీ**
**- ఒక్క తప్పు దొర్లినా ఉపేక్షించేది లేదు : స్వప్నిల్ దినకర్ పుండ్కర్**



**శ్రీకాకుళం , ఏప్రిల్ 18 (మనసులో మాట) :** భూ రికార్డుల నమోదులో పారదర్శకతకు పెద్దపీట వేస్తూ, రైతులకు అక్షర దోషం లేని పట్టాదారు పాసు పుస్తకాలను అందించడమే లక్ష్యంగా జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ క్షేత్రస్థాయిలో 'ఆపరేషన్ వెరిఫికేషన్' చేపట్టారు. శ్రీకాకుళం జిల్లా లోని ఎల్.ఎన్ పేట మండలం సిద్ధాంతం గ్రామంలో పర్యటించిన ఆయన, రికార్డుల సవరణ ప్రక్రియను అంగుళం అంగుళం పరిశీలించారు. గ్రామంలోని మొత్తం 405 ఖాతాల స్థితిగతులపై కలెక్టర్ ఆరా తీశారు. మార్చి నెలలో జరిగిన వెరిఫికేషన్ డేటాను గత రెండు రోజుల తాజా సర్వేతో పోల్చి విశ్లేషించారు. గతంలో 359 ఖాతాల్లో డేటా తప్పుగా ఉన్నట్లు గుర్తించగా, వాటిని ప్రస్తుతం పూర్తిగా సరి చేశామని సిబ్బంది వివరించారు. మొత్తం ఖాతాల్లో 271 ఖాతాలు ముద్రణకు సిద్ధంగా ఉన్నట్లు గుర్తించారు. సంక్లిష్టంగా ఉన్న మరో 26 ఖాతాలను ఆర్డీవో స్థాయి వెరిఫికేషన్ కోసం పంపినట్లు సిబ్బంది పేర్కొన్నారు. చనిపోయిన వారి పేరిట ఉన్న రికార్డులను కూడా సరి చేసినట్లు చెప్పగా, మిగిలిన ఖాతాల్లో ఫోన్ నంబర్లు, చిన్న చిన్న అక్షర దోషాలను గుర్తించి, వెంటనే సరిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.

**రైతులతో ముఖాముఖి..ఫిర్యాదుల పరిష్కారం:**

సిద్ధాంతం గ్రామంలో రైతుల ఖాతాలను రాండమ్‌గా తనిఖీ చేసి, సిబ్బంది మీ ఇంటికి వచ్చారా? వివరాలు సరిచూశారా?.. అంటూ కలెక్టర్ నేరుగా గ్రామస్తులను ప్రశ్నించారు. దీనిపై గ్రామస్తులు స్పందిస్తూ వీఆర్వో, సర్వేయర్లు తమ సమస్యలను పరిష్కరించారని సానుకూలంగా సమాధానమిచ్చారు. గ్రామంలోని రైతు బాలి హరి ఖాతాను పరిశీలించి అందులో వివరాలను స్వయంగా చదివి వినిపించారు. రైతు తన వివరాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఇదే సమయంలో సిద్ధాంతం గ్రామంలోని '22-ఏ'లో ఉన్న గ్రామకంఠం సమస్యను రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన ఆయన, ప్రస్తుత సర్వే ద్వారా గ్రామకంఠాన్ని 22-ఏ నుంచి తొలగించినట్లు స్పష్టం చేస్తూ రైతులకు తీపి కబురు అందించారు.

**15 కిలోమీటర్ల దూరంలోని.. రైతు సోమేశ్వరరావు ఇంటికి..**

సిద్ధాంతం గ్రామంలో పర్యటిస్తున్న సమయంలో, అదే గ్రామంలో భూమి ఉన్న సరుబుజ్జిలి మండలం పర్వతాల పేటకు చెందిన రైతు అరసవిల్లి సోమేశ్వరరావు ఖాతా వివరాలను కలెక్టర్ పరిశీలించారు. కేవలం ఫోన్ కాల్‌తో సరిపెట్టకుండా, అక్కడి నుంచి 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న పర్వతాల పేటకు కలెక్టర్ స్వయంగా చేరుకున్నారు. సోమేశ్వరరావు ఇంటి వద్ద కూర్చుని, ఆయన వివరాలన్నీ చదివి వినిపించారు. ఖాతాలో ఉన్న ప్రతి అక్షరాన్ని సరిపోల్చుకుని రైతు సంతృప్తి వ్యక్తం చేసే వరకు అక్కడే ఉండి సమాచారం రాబట్టారు. ఈ పర్యటనలో ఎస్ డి సీ ఎస్వీ లక్ష్మణమూర్తి, స్థానిక తహసీల్దార్ జామి ఈశ్వరమ్మ, రీ సర్వే సిబ్బంది, రెవెన్యూ, గ్రామ సచివాలయ అధికారులు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమానికి శ్రీకారం



**- ప్రతి నెల రెండో శనివారం పరిశుభ్రతకు ప్రత్యేక చర్యలు**
**- స్వచ్ఛమైన పట్టణం కోసం సమగ్ర కార్యాచరణ**
**- పరిసరాల పరిశుభ్రతలో అందరూ పాల్గొనాలి-ఎమ్మెల్యే గొండు శంకర్**

**శ్రీకాకుళం , ఏప్రిల్ 18 (మనసులో మాట) :** శనివారం దండి వీధి, దోబి ఘాట్ చెరువు వద్ద స్వర్ణాంధ్ర -- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు శంకర్ ఘనంగా ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రతి నెల మూడవ శనివారం నిర్వహిస్తూ పట్టణాల్లో పరిశుభ్రతను పెంపొందించడంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ పరిశుభ్రమైన పరిసరాలు ప్రజల ఆరోగ్యానికి ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. పరిశుభ్రత కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి కర్తవ్యమని ఆయన స్పష్టం చేశారు. ప్రజలు తమ ఇళ్ల పరిసరాలతో పాటు వీధులు, కాలనీలు కూడా శుభ్రంగా ఉంచేలా చైతన్యం కలిగి ఉండాలని సూచించారు. దండి వీధి ప్రాంతంలోని దోబి ఘాట్ చెరువు వద్ద పేరుకుపోయిన చెత్తను తొలగించి, చెరువు పరిసరాలను పరిశుభ్రంగా మార్చే కార్యక్రమాన్ని చేపట్టారు. మురుగు, చెత్త నిల్వలు తగ్గించడంతో పాటు వాతావరణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకున్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా పట్టణం మరింత సుందరంగా మారుతుందని అధికారులు తెలిపారు. ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే ఈ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిరంతరంగా కొనసాగిస్తూ ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన పెంపొందించేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా సమాజంలో మంచి మార్పు తీసుకురావడం లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది, స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వరకట్న రహిత సమాజమే లక్ష్యం కావాలి

**- వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు : డిఎల్ఎస్ఏ కార్యదర్శి హరిబాబు**



**శ్రీకాకుళం , ఏప్రిల్ 18 (మనసులో మాట) :** వివాహానికి ముందు గానీ, పెళ్లి సమయంలో లేదా ఆ తర్వాత కూడా ధన, వస్తు రూపాల్లో కట్నం డిమాండ్ చేయడం చట్టరీత్యా కఠినమైన నేరమని, ఇలాంటి వేధింపులకు పాల్పడే వారికి జైలు శిక్ష తప్పదని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. హరిబాబు హెచ్చరించారు. కిల్లిపాలెం గ్రామంలో నిర్వహించిన వరకట్న నివారణ అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. వరకట్న వేధింపులకు గురవుతున్న మహిళలు అధైర్యపడకుండా ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. బాధితులు జిల్లా న్యాయ సేవాధికార సంస్థను ఆశ్రయిస్తే, నిష్ణాతులైన కౌన్సిలర్ల ద్వారా సమస్యలను సామరస్యంగా పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా కిల్లిపాలెం గ్రామాన్ని వరకట్న రహిత గ్రామంగా తీర్చిదిద్దుతామని గ్రామస్తులందరితో ఆయన ప్రతిజ్ఞ చేయించారు. పోక్సో ప్రత్యేక న్యాయమూర్తి ఎన్. సునీత మాట్లాడుతూ.. ఆడపిల్లలపై జరుగుతున్న అన్యాయాలను ఎదిరించాలని, చట్టం ఎప్పుడూ బాధితుల పక్షాన ఉంటుందని పేర్కొన్నారు. దిశ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి. నారిమణి మాట్లాడుతూ.. కట్నం కోసం వేధించే వారిపై ఉక్కుపాదం మోపుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి. శశికళ, వై. హిమబిందు, డి. దేవభూషణరావు, మహిళా పోలీసులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పాకాల పాడు గ్రామంలో కార్డెన్ సెర్చ్..డ్రోన్ కెమెరాల తో పహారా



**గొలుగొండ , ఏప్రిల్ 18 (మనసులో మాట) :** :గంజాయి అమ్మకాలకు సహకరిస్తున్న వారిపై నిఘా పెట్టాలని స్పీకర్ అయ్యన్న అదేశాలు మేరకులిగొలుగొండ మండలంపాకలపాడు గ్రామం లో పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు.శనివారం తెల్లవారు 4 గంటలకే గ్రామంలో నాలుగు దిక్కుల్లో పోలీసులు తనిఖీలు చేశారు. రికార్డులు లేని 40 బైకులు కారు స్వాధీనం చేసుకున్నారు. నర్సీపట్నం సబ్‌డివిజన్‌లో 'ఆపరేషన్ వజ్రప్రహార్' కార్డన్ సెర్చ్ నిర్వహించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాదకద్రవ్యాల నియంత్రణ కోసం చేపట్టిన ప్రత్యేక కార్యక్రమం "ఆపరేషన్ వజ్రప్రహార్" లో భాగంగా అనకాపల్లి జిల్లా నర్సీపట్నం సబ్‌డివిజన్ పరిధిలోని గొలుగొండ పోలీస్ స్టేషన్‌కు చెందిన పాకలపాడు గ్రామంలో శనివారం భారీ స్థాయిలో కార్డన్ & సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. డీఎస్పీ పి. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నర్సీపట్నం రూరల్ సర్కిల్, టౌన్, గొలుగొండ, మాకవరపాలెం, నాతవరం పోలీస్ స్టేషన్ల సిబ్బంది, ఈగల్ టీం, స్పెషల్ పార్టీ కలిసి సుమారు 70 మంది ఈ సెర్చ్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని హాట్‌స్పాట్ ప్రాంతాలు, అద్దె ఇళ్లు, ఖాళీ భవనాలు, పాడుబడిన ఇళ్లలో పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. మాదకద్రవ్యాలకు సంబంధించి అనుమానం ఉన్న ప్రాంతాలను ప్రత్యేకంగా పరిశీలించారు. ఆపరేషన్‌లో భాగంగా మొత్తం 700 ఇళ్లు, 1000 మంది వ్యక్తులు, 270 వాహనాలు తనిఖీ చేయగా, సరైన పత్రాలు లేని 44 మోటార్ సైకిళ్లు, ఒక కారు స్వాధీనం చేసుకున్నారు. పాత నార్కోటిక్ కేసుల్లో ఉన్న అనుమానితులను పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు ప్రజలకు డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక మరియు చట్టపరమైన నష్టాలపై అవగాహన కల్పించారు. యువత భవిష్యత్తును మాదకద్రవ్యాలు నాశనం చేస్తున్నాయని హెచ్చరించారు. ప్రజలు తమ పరిసరాల్లో గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఉంటే ఈగల టోల్ ఫ్రీ నెంబర్ 1972 లేదా 100కు తెలియజేయాలని కోరారు. సమాచారం ఇచ్చే వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. కార్యక్రమం చివర్లో పోలీసు అధికారులు, సిబ్బంది, ప్రజలతో కలిసి "ఆపరేషన్ వజ్రప్రహార్ ప్రతిజ్ఞ" చేశారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రజల సహకారం అత్యంత అవసరమని అధికారులు పేర్కొన్నారు. మాదకద్రవ్యాల నిర్మూలన కోసం ఇలాంటి ప్రత్యేక చర్యలు రాష్ట్రవ్యాప్తంగా నిరంతరం కొనసాగుతాయని పోలీసులు తెలిపారు.

# పలాస కాశీబుగ్గ ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా అధ్యక్షులుగా అంది రాము



**పలాస , ఏప్రిల్ 18 (మనసులో మాట) :** పలాస కాశీబుగ్గ ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా అంది రామును సభ్యులుఏకగ్రీవంగా ఎన్నికున్నారు. శనివారం పలాస ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో సీనియర్ జర్నలిస్టులు డి.మహరణ, ఎస్ వి రమణ, సదాశివుని హరి నారాయణ, సిహెచ్ జగదీష్ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ సభ్యుల సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులు ఒక ఏడాది పాటు కొనసాగే కార్యవర్గంను ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా సీనియర్ జర్నలిస్ట్ పువ్వుల జోగారావు(శివజ్యోతి), ఉపాధ్యక్షులుగా డి రాజ గోపాల్, దుర్యోధన మహారణ, కార్యదర్శిగా గోరు భాస్కరరావు, కోశాధికారిగా నల్లాన అశోక్ కుమార్, సహాయ కార్యదర్శిగా సవర చిన్నబాబు, ముఖ్య సలహాదారులుగా వంకల రాజారావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు రాము మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ సభ్యుల సంక్షేమానికి కృషి చేస్తానని, తనను నమ్మి అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నెరవేరుస్తానని తెలిపారు. అధ్యక్షులు రాము ఎంపిక పట్ల జర్నలిస్టులు అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

## నేడు అనకాపల్లిలో మహిళా బిల్లును అడ్డుకున్న కాంగ్రెస్ తీరు పై బిజెపి పార్టీ ఆందోళన

- ధర్నాకు ముత్యాల వెంకటేశ్వరరావు, పిల్లా రమాకుమారి హాజరు
- బిజెపి శ్రేణులు పాల్గొనాలి ద్వారపురెడ్డి పరమేశ్వరరావు



**అనకాపల్లి రూరల్ , ఏప్రిల్ 18 (మనసులో మాట) :** ఆదివారం అనకాపల్లిలో నిర్వహించు ఆందోళనకు బిజెపి శ్రేణులు భారీగా పాల్గొవాలని అనకాపల్లి జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షుడు ద్వారపరెడ్డి పరమేశ్వరరావు పిలుపునిచ్చారు. శనివారం ఆయన జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డేడ నాగేశ్వరరావు, నర్సింగ్ యాదవ్ తో కలిసి పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ద్వారపరెడ్డి పరమేశ్వరరావు మాట్లాడుతూ మహిళా రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్, ప్రతిపక్షాలు అడ్డుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తూ, రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు అనకాపల్లి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం ఐదు గంటలకు ప్రధాన కూడలిలో ధర్నా కార్యక్రమం చేపడతామన్నారు. ముందుగా అనకాపల్లి జిల్లా పార్టీ కార్యాలయం నుండి నాలుగు రోడ్ల జంక్షన్ వరకు ప్లే కార్డ్స్, బ్యానర్లు పట్టుకొని భారీ నిరసన ర్యాలీ నిర్వహిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ, మిత్రపక్షాలతో కలిసి మహిళా రిజర్వేషన్ బిల్లును కుట్రలు, కుతంత్రాలతో అడ్డుకోవడం దారుణమన్నారు. మహిళల హక్కులు, సాధికారతకు వ్యతిరేకంగా జరుగుతున్న ఈ చర్యలను ప్రజలకు తెలియజేసే ఉద్దేశంతో ఈ ర్యాలీ ఏర్పాటు చేయడం జరిగిం దన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ప్రముఖ సంఘ సేవకుడు, వ్యాపారవేత్త బిజెపి నాయకులుముత్యాల వెంకటేశ్వరరావు (ఎం.వి.ఆర్), యలమంచిలి మున్సిపల్ చైర్ పర్సన్, బిజెపి నేషనల్ కౌన్సిల్ మెంబర్ పిల్లా రమాకుమారి హాజరవు తారన్నారు. మహిళలకు జరుగుతున్న అన్యాయంకు వ్యతిరేకంగా చేపట్టిన నిరసన ర్యాలీలో మహిళలు, యువకులు, పార్టీ పదాధికారులు, మండల అధ్యక్షులు, కిసాన్ మోర్చా, మైనారిటీ మోర్చా, దళిత మోర్చా, ఓబీసీ మోర్చా, యువ మోర్చా, మహిళా మోర్చా నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవల సిందిగా పరమేశ్వరరావు కోరారు.

## దేవరాపల్లిలో రీ సర్వే పై అవగాహన ర్యాలీ



**దేవరాపల్లి , ఏప్రిల్ 18 (మనసులో మాట) :** మండల కేంద్రం దేవరాపల్లిలో రీ సర్వే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు తహశీల్దార్ పి.లక్ష్మీదేవి శనివారం తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో ఈ రీ సర్వేపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి, గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సర్వే తో ప్రభుత్వ భూమి, జరాయితీ భూమిని, గుర్తించి జిరాయికి భూమి యజమానికి పట్టాదారు పాస్ బుక్ అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి, నీటి సంఘం చైర్మన్ గుల్లిపల్లి మురళీకృష్ణ, మండల సర్వేయర్ జగదీష్, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ వెంకన్న, వీఆర్వో బి.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రోలుగుంట కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో ప్రభంజనం

**రోలుగుంట , ఏప్రిల్ 18 (మనసులో మాట) :** అనకాపల్లి జిల్లా, రోలుగుంట మండలం గ్రామీణ ప్రాంతంలో విద్యాలయంగా నిలిచే రోలుగుంట ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాల్లో అసాధారణ ప్రతిభ కనబరిచి అందరినీ ఆశ్చర్యపరిచింది. మండలం, జిల్లా, రాష్ట్ర స్థాయిలో తన సత్తా చాటుకున్న ఈ రోలుగుంట జూనియర్ కళాశాల, గత కొన్ని సంవత్సరాలుగా నిరంతర విజయాలతో ప్రతిష్టాత్మక పేరు సంపాదించుకుంది. 2024-25 అకడమిక్ సంవత్సరంలో ఇంటర్ రెండవ సంవత్సర పరీక్షల్లో రాష్ట్రవ్యాప్తంగా మొదటి స్థానం కైవసం చేసుకోవడంతో ఈ కాలేజీకి కొత్త గుర్తింపు లభించింది. పలువురు విద్యార్థులు 100% శాతం మార్కులతో పాస్ అవుతూ,అందరి ప్రశంసలు అందుకున్నారు. 2025-26 సంవత్సరానికి కూడా జిల్లా స్థాయిలో మొదటి స్థానం సాధించిన ఈ కళాశాల విద్యార్థులు, రాష్ట్రంలోని అతి ప్రతిష్టాత్మకమైన ఉన్నత కళాశాలల్లో ఎంపికయ్యారు. ఇంటర్ ఫలితాల ఆధారంగా విట్స్, ఐఐటి వంటి పరీక్షల్లో అర్హత పొందిన వారు, భవిష్యత్ విద్యాభ్యాసంలో బలమైన పునాది వేసుకున్నారు. "ఇది మా కళాశాలకు గర్వకారణం. కళాశాల ప్రారంభం నుంచి జిల్లా, రాష్ట్ర స్థాయిలో మంచి గుర్తింపు, మంచి పేరు ఉంది. విద్యార్థులు, అధ్యాపకుల కృషి ఫలితంగానే ఈ విజయాలు సాధ్యమయ్యాయి" అని ప్రిన్సిపల్ అప్పలరాజు తెలిపారు. జిల్లా విద్యా అధికారులు,







స్థానిక నాయకులు, పెద్దలు ఈ సాఫల్యాన్ని ప్రశంసిస్తూ అభినందనలు తెలిపారు. కళాశాలలో గణిత అధ్యాపకుడిగా పనిచేస్తున్న సాయి మాస్టారు (సహదేవుడు) గత సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం చేత ఉత్తమ అధ్యాపకునిగా పురస్కారం పొందారు. ఈ పురస్కారం కళాశాల ప్రతిష్టకు మరింత గర్వకారణం. విద్యార్థుల పట్ల అధ్యాపకుల అంకిత భావం, క్రమశిక్షణ, నిరంతర మార్గదర్శకత్వం వలన ఈ ఫలితాలు వచ్చాయి. గ్రామీణ ప్రాంతాల్లోని చిన్న చిన్న గ్రామాల నుంచి వచ్చే విద్యార్థులు, పరిమిత సౌకర్యాల మధ్య ఈ స్థాయి ప్రదర్శన చేయడం అందరికీ ప్రేరణ. కళాశాల ప్రారంభం నుంచి జిల్లా, రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందిన ఈ సంస్థ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధిస్తుందని అంచనా.రోలుగుంట ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్ ఫలితాల్లో ప్రభంజనం సృష్టిస్తూ, గ్రామీణ విద్యార్థులకు అమోఘ ప్రేరణగా నిలుస్తోంది. ఇలాంటి విజయాలు గ్రామీణ విద్యా వ్యవస్థకు కొత్త నిర్వచనం తెలిపుతూ చుట్టుపక్కల పల్లె ప్రజలకు తల్లిదండ్రులకు ఆదర్శంగా విద్యార్థులకు ఆకర్షణీయంగా నిలవడంతో కాలేజీ ప్రిన్సిపల్ అప్పలరాజుతో పాటు సిబ్బందికి పలువురు ప్రజా ప్రతినిధులు అధికారులు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎం. అప్పలరాజుతో పాటు అధ్యాపకులు బి. సహదేవుడు. సాయి మాస్టర్, పి. మల్లికార్జున రావు, ఎల్. తులసి, పి. శ్రీనివాసరావు (సివిక్స్), పి. శ్రీనివాసరావు (తెలుగు), కె. సురేష్ కుమార్, ఎం.ఎ.వి. ప్రసాద్, కె.ఎస్.ఎస్. శ్రీనివాసరావు, కె. విజయకుమార్, ఎస్. సత్తిబాబు, బి.వి.వి. సత్యనారాయణ మరియు కార్యాలయ సిబ్బంది. ఎం. పద్మావతి, ఒ. నందకిషోర్, ఎ. పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ "వజ్రప్రహార్" లో కురుపాం లో "మెగా కార్డన్ డే"



**జియ్యమ్మవలస , ఏప్రిల్ 18 (మనసులో మాట) :** పార్వతీపురం మన్యం జిల్లా, పాలకొండ పోలీస్ సబ్ డివిజన్, ఎల్వింపేట సర్కిల్, కురుపాం పోలీసు స్టేషన్ పరిధి లోని పూతికవలస గ్రామం.లో శనివారం కార్డన్ సెర్చ్ కార్యక్రమం జరిగిందని ఎస్.ఐ నారాయణ రావు తెలిపారు. ఈగల్ చీఫ్ ఆకే రవి కృష్ణ పర్యవేక్షణలో, పార్వతీపురం మన్యం జిల్లా ఎస్.పి మాధవరెడ్డి ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నియంత్రణకు చేపట్టిన ప్రత్యేక కార్యక్రమం "ఆపరేషన్ వజ్రప్రహార్" లో ఈ మెగా కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించబడిందన్నారు. మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా మరియు సంబంధిత నేరాలను అరికట్టడమే లక్ష్యంగా ఈ ప్రత్యేక తనిఖీలు చేపట్టబడ్డాయని తెలిపారు. ఈ మెగా కార్డన్ ఉ సెర్చ్ ఆపరేషన్ ఎల్విన్ పేట సి.ఐ హరి ఆధ్వర్యంలో నిర్వహించగా. పోలీసు అధికారులు, సిబ్బంది, స్పెషల్ టీమ్‌లు కలిసి గుర్తించిన హాట్‌స్పాట్ ప్రాంతాలలో విస్తృతంగా తనిఖీలు చేపట్టారన్నారు. ముఖ్యంగా మాదకద్రవ్యాల వినియోగం జరుగుతున్నట్లు అనుమానం ఉన్న ప్రాంతాలు, అద్దె ఇళ్లు, ఖాళీ భవనాలు, మరియు ఇతర అనుమానాస్పద ప్రదేశాలలో మరియు పాత గంజాయి మరియు నార్కోటిక్ కేసులలో ఉన్నటువంటి ముద్దాయిలను పోలీసులు సోదాలు నిర్వహించారు. ఈ కార్డన్ ఉ సెర్చ్ ఆపరేషన్‌లో భాగంగా మొత్తం 35 మంది పోలీసు అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించి ప్రజల వివరాలు, వాహనాల వివరాలు మరియు అనుమానాస్పద వ్యక్తులపై పరిశీలన చేపట్టారని అన్నారు. ఈ ఆపరేషన్‌లో భాగంగా: మొత్తం 500 మంది వ్యక్తులను తనిఖీ చేసి 42 వాహనాలను తనిఖీ చేయగా 05 సరైన పత్రాలు లేని వాహనాలను గుర్తించి సీజ్ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు ప్రజలకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక మరియు చట్టపరమైన దుష్పరిణామాల గురించి అవగాహన కల్పించబడిందన్నారు. గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని, కుటుంబ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతుందని వివరించబడిందని తెలిపారు. ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే ఏపీ ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇచ్చే వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో భాగంగా పోలీసు అధికారులు, సిబ్బంది మరియు ప్రజలతో కలిసి "ఆపరేషన్ వజ్రప్రహార్ ప్రతిజ్ఞ" నిర్వహించి మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడాలని ప్రతిజ్ఞ చేశారు. సమాజాన్ని డ్రగ్స్ రహితంగా మార్చడంలో ప్రజల సహకారం ఎంతో ముఖ్యమని ఈ సందర్భంగా అధికారులు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాదకద్రవ్యాల వ్యాప్తిని పూర్తిగా అరికట్టే దిశగా "ఆపరేషన్ వజ్రప్రహార్" కింద ఇలాంటి ప్రత్యేక చర్యలు నిరంతరం కొనసాగుతాయని పోలీసులు తెలిపారు. ప్రజల సహకారంతో డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

## గోమంగి సచివాలయం పూర్తిస్థాయిలో సిబ్బందిని నియమించాలి



**పెదబయలు , ఏప్రిల్ 18 (మనసులో మాట) :** అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు మండలం మారుమూల ప్రాంతమైన గోమంగి సచివాలయంలో గత ప్రభుత్వం ఉన్నప్పుడు పూర్తిస్థాయిలో సిబ్బంది ఉండేవారు అని ఆదివాసి గిరిజన సంఘం పెదబయలు మండల అధ్యక్షులు జంపరంగి సునీల్ కుమార్ తెలిపారు. అయిన మాట్లాడుతూ పూర్తిస్థాయి సచివాలయం సిబ్బంది లేక గోమంగి పంచాయతీ ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్న పరిస్థితి కనిపిస్తుంది విఆర్వో ఇంచార్జీ అగ్రికల్చర్ ఇంచార్జి సెక్రెటరీ ఇంచార్జీ డి ఏ సస్పెండ్ ఇటువంటి పరిస్థితుల్లో గోమంగి సచివాలయం ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ ఉండటంతో ఆధార్ పెన్షన్ కేస్టు సర్టిఫికెట్లు ఫ్యామిలీ సర్టిఫికెట్ అనేక రకాలు సర్టిఫికెట్ తీసుకోవాలన్న ఇబ్బంది పడాల్సిన పరిస్థితి వస్తుంది కాబట్టి ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సంబంధిత అధికారులు వెంటనే స్పందించి గోమంగి సచివాలయం పూర్తిస్థాయిలో అధికారులు నియమించాలని డిమాండ్ చేశారు. లేనియెడల సచివాలయంలో ప్రజలతో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేయాలి : జేసీ



**పార్వతీపురం / సాలూరు , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 18 :** పట్టాదారు పాస్ పుస్తకాల జారీ, మ్యుటేషన్లు మరియు రీ-సర్వే ప్రక్రియలో ఉన్న పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి సర్వేయర్లను ఆదేశించారు. ఎక్కడా గడువు మించకుండా పారదర్శకంగా పనులు జరగాలని సూచించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో శనివారం జాయింట్ కలెక్టర్ తహశీల్దార్, డిప్యూటీ తహశీల్దార్లు మరియు సర్వేయర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రెవెన్యూ, సర్వే అంశాలపై కీలక ఆదేశాలు జారీ చేశారు. రెవెన్యూ రికార్డుల ను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయాలని, అడంగల్ మరియు ఎఫ్.ఎమ్.బిలలో తప్పులు లేకుండా చూడాలని డి.టిలకు సూచించారు. రెవెన్యూ మరియు సర్వే విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసి, ప్రజలకు కార్యాలయాల చుట్టూ తిరిగే పని లేకుండా సేవలు అందించాలని జె.సి పేర్కొన్నారు. పీజీఆర్ఎస్ ద్వారా వచ్చే భూ సంబంధిత ఫిర్యాదులను క్షేత్రస్థాయి లో పరిశీలించి, బాధితులకు న్యాయం చేయాలని తహశీల్దార్‌కు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో తహశీల్దార్, మండల సర్వేయర్లు, రెవెన్యూ సిబ్బంది మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అండగా మేమున్నాం..ఆపదలో ఆర్థిక సాయం



**ఆమదాలవలస , ఏప్రిల్ 18 (మనసులో మాట) :** ఆముదాలవలస నియోజకవర్గం పొందూరు మండలం లోలుగు కి చెందిన జనసేన కార్యకర్త లొట్టి వెంకటస్వామి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో మంగళవారం జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు పిసిని చంద్రమోహన్ మరియు నియోజకవర్గ ఇన్చార్జి పేడాడ రామ్మోహన్ రావు గారు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి స్థానిక జనసైనికులు సహకారంతో ఆ కుటుంబానికి 40 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. భవిష్యత్తులో అన్ని విధాలా ఆ కుటుంబానికి అండగా జనసేన పార్టీ శ్రేణులు నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల నాయకులు కొంచాడ చిన్నంనాయుడు, పొన్నాడ బాలకృష్ణ, కొంచాడ సూర్య, లోలుగు సురేష్, కోరాడ రాజు, గార బాబురావు, లొట్ల మనోజ్, బెల్లాన శివప్రసాద్, ఆబోతుల దినేష్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## హుకుంపేటలో రేపు విద్యుత్ నిలిపివేత

**హుకుంపేట , ఏప్రిల్ 18 (మనసులో మాట) :** శ్రీ శ్రీ శ్రీ మోదకొండమ్మ తల్లి జాతర మహోత్సవాల ఏర్పాట్లలో భాగంగా హుకుంపేట మండల కేంద్రంలో ఆదివారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నారు. విద్యుత్ లైన్లకు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించే పనులు చేపట్టనున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మండల హెడ్ క్వార్టర్స్ పరిధిలో పూర్తిస్థాయిలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది. జాతర ముందస్తు ఏర్పాట్లలో ఎటువంటి ఆటంకం కలగకుండా ఉండేందుకు ఈ చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మండల కేంద్రంలోని ప్రజలు, వ్యాపారస్తులు ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని, పనులకు సహకరించాలని ఉత్సవ కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు.

# రక్తదానం ప్రాణదానం - యువత ముందుకు రావాలి”

### - పద్మ పూజిత గ్రూప్ ఆధ్వర్యంలో భారీ మెగా రక్తదాన శిబిరం : ఎమ్మెల్యే గొండు శంకర్ పిలుపు

**శ్రీకాకుళం , ఏప్రిల్ 18 (మనసులో మాట) :** సమాజ సేవలో భాగంగా పద్మ పూజిత గ్రూప్ ఆధ్వర్యంలో విస్తృత స్థాయిలో మెగా రక్తదాన శిబిరాలు ఈరోజు శనివారం ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల్లో ఘనంగా నిర్వహించబడ్డాయి. వీల్స్ మార్ట్, పద్మ పూజిత ఫైనాన్స్, పద్మ పూజిత ప్రాపర్టీస్, వీల్ స్మార్ట్ కార్ హబ్ మరియు వీల్స్ మార్ట్ సర్వీస్ సెంటర్ సంయుక్తంగా ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టి ప్రజల్లో మానవతా విలువలను పెంపొందించే దిశగా ముందడుగు వేశాయి. ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీకాకుళం పట్టణంలోని పెదపాడు రోడ్డులో ఉన్న వీల్స్ మార్ట్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన రక్తదాన శిబిరం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఉదయం నుంచే యువత, స్థానిక ప్రజలు, వివిధ వర్గాల స్వచ్ఛంద సేవకులు పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సాహంగా రక్తదానం చేశారు. మానవ సేవే మాధవ సేవ అనే భావనతో పాల్గొన్న రక్తదాతలు సమాజానికి ఆదర్శంగా నిలిచారు. శిబిరం నిర్వహణను నిర్వాహకులు అత్యంత సమర్థవంతంగా చేపట్టారు. రక్తదాతలకు అవసరమైన వైద్య పరీక్షలు, ఆరోగ్య భద్రతా ఏర్పాట్లు, విశ్రాంతి సదుపాయాలు వంటి అన్ని మౌలిక వసతులను కల్పించారు. రక్తదానం చేసే ప్రతి వ్యక్తికి అవగాహన కల్పిస్తూ, దాని ప్రాముఖ్యతను వివరించారు. రక్తదానం ద్వారా అనేక ప్రాణాలను కాపాడవచ్చని నిర్వాహకులు వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ రక్తదానం మహత్తరమైన సేవ అని పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ, “రక్తదానం




అనేది ప్రాణదానం లాంటిది. మనం ఇచ్చే ఒక్క యూనిట్ రక్తం కూడా అత్యవసర పరిస్థితుల్లో ఉన్న రోగికి ప్రాణవాయువుగా మారుతుంది. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలి. ముఖ్యంగా యువత ముందుకు వచ్చి రక్తదానం చేయడం ఎంతో హర్షణీయం” అని తెలిపారు. ప్రతి ఆరోగ్యవంతుడు నిరంతరం రక్తదానం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే పద్మ పూజిత గ్రూప్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. సమాజానికి ఉపయోగపడే ఇలాంటి కార్యక్రమాలు మరింత మందిని ప్రేరేపిస్తాయని ఆయన పేర్కొన్నారు. సంస్థ సామాజిక బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించడం ప్రశంసనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో వీల్స్ మార్ట్ మేనేజింగ్ డైరెక్టర్ ఫణి కుమార్, సంస్థ సిబ్బంది, వివిధ శాఖల ప్రతినిధులు మరియు స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

# హర్ ఘర్ జల్ క్రింద రూ.697 కోట్లతో 2 లక్షల 11 వేల కుళాయి కనెక్షన్లు

### డిసెంబర్ 2028 నాటికి పూర్తి చెయ్యాలనే లక్ష్యం : జిల్లా వాటర్ అండ్ సానిటేషన్ కమిటీ ఆమోదం


**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 18 :** జిల్లాలో ఇంటింటికీ కుళాయి కార్యక్రమం పదకమైన హర్ ఘర్ జల్ క్రింద రూ. 697 కోట్ల అంచనా తో 2 లక్షల 11 వేల కుళాయి కనెక్షన్లు డిసెంబర్ 2028 నాటికి పూర్తి చెయ్యాలనే లక్ష్యం తో జిల్లా కమిటి ఆమోదం తెలిపింది. జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి అధ్యక్షతన శనివారం కలెక్టరే సమావేశ మందిరం లో జిల్లా వాటర్ అండ్ సానిటేషన్ కమిటీ సమావేశం జరిగింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 50:50 నిష్పత్తి లో ఖర్చు చేసే ఈ పథకం క్రింద జిల్లా కార్యాచరణ ప్రణాళికను కమిటి ఆమోదించింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జల జీవన్ మిషన్ క్రింద 1438 పనులు 395 కోట్ల రూపాయల అంచనా వ్యయం తో చేపడుతున్నామని, వీటిలో 1180 పనులు పూర్తయ్యాయని, 244 పనులు పురోగతి లో ఉన్నాయని తెలిపారు. ఇంతవరకు 218.47 కోట్ల రూపాయలను ఇందుకోసం ఖర్చు



చేయడం జరిగిందని తెలిపారు. జల జీవన్ మిషన్ క్రింద 103 గ్రామాల్లో శత శాతం కుళాయిలను వేయడం జరిగిందని తెలిపారు. పురోగతిలోనున్న పనులన్నీ వేగంగా పూర్తీ చేయాలనీ అధికారులకు ఈ సందర్భంగా ఆదేశించారు. పనులు పూర్తయిన చోట రహదారి పనులను కూడా పూర్తి చేయాలనీ అన్నారు. ఈ సమావేశం లో కమిట్టీ సభ్యులు ఆర్,డబ్ల్యు.ఎస్. ఎస్.ఈ కవిత, జిల్లా పరిషత్ సి.ఈ.ఓ సత్యనారాయణ, డి.పి.ఓ మల్లిఖార్జున రావు, డ్వామా పి.డి. శారద దేవి, ఇరిగేషన్ ఈ ఈ ఎం.వి. రమణ, జిల్లా విద్యా శాఖాధికారి మాణిక్యం నాయుడు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి తారక రామా రావు, గిరిజన సంక్షేమ సఖ్య డి డి శ్రీనివాస రావు, డి.ఆర్.డి.ఏ పి.డి. శ్రీనివాస రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి , గ్రౌండ్ వాటర్ డి డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభకు ప్రశంసాలు అందించిన అల్లూరి జిల్లా కలెక్టర్ టీ నిశాంతి

**అనంతగిరి , ఏప్రిల్ 18 (మనసులో మాట) :** అల్లూరి జిల్లా అనంతగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సెకండ్ ఇయర్ కామర్స్ గ్రూపు చదివిన కొర్ర శ్రీను 17 అత్యుత్తమ 947 మార్కులు సాధించడంతో తన ప్రతిభకు ప్రశంసాలు అందించిన జిల్లా కలెక్టర్ టి నిశాంతి అనంతగిరి మండలం గిరిజన ప్రాంతంలో ఎన్నో సంవత్సరాలుగా ఇంటర్ పరీక్షా కేంద్రం లేక పోవడంతో అరకు లోయ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్షలు నిర్వహించేవారు అయితే గత రెండు సంవత్సరాల నుండి అనంతగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్షా కేంద్రం ఏర్పాటు చేయడంతో విద్యార్థులకు ఎటువంటి ఒత్తిడి లేకుండా పరీక్షలు రాస్తున్నారు మండల కేంద్రంలో జూనియర్ కళాశాలలో ఈ సంవత్సరం రాసిన పరీక్ష ఫలితాలలో అనంతగిరి మండలం తోకూరు పంచాయతీ కొత్తవలస గ్రామానికి చెందిన తల్లి రాములమ్మ తండ్రి కొర్ర అప్పలనాయుడు కొన్ని సంవత్సరాలుగా ఆటో నడుపుకుంటూ కుటుంబ పోషణ జరుపుకుంటున్నారు అయితే తన కుమారుడు అనంతగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కామర్స్ గ్రూపు చదివి 947 మార్కులు సాధించడంతో అల్లూరి జిల్లా కలెక్టర్ టి నిశాంతి జాయింట్ కలెక్టర్ తిరుమణి




శ్రీ పూజ అల్లూరి జిల్లా విద్యాశాఖ అధికారి బీమా శంకర్రావు జిల్లా కార్యాలయంలో ప్రశంసించారు అత్యుత్తమ మార్కులతో అల్లూరి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసాలు పొందిన కుమారుని పట్ల తల్లితండ్రులు సంతోష వ్యక్తం చేశారు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహిచాలని జూనియర్ కళాశాల సిబ్బంది ప్రశంసించారు

# మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి



**- నగరంలో 50 వేల పండ్ల మొక్కల పంపిణీకి ఏర్పాట్లు**
**- మరో 10 వేల ఇళ్లకు త్రాగునీటి సరఫరాకు ప్రణాళిక**
**- జిల్లా కలెక్టర్ ఎస్. రాం సుందర్ రెడ్డి**

**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 18 :** నగర ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించడమే లక్ష్యంగా మున్సిపల్ యంత్రాంగం పనిచేయాలని జిల్లా కలెక్టర్ మరియు కార్పొరేషన్ ప్రత్యేక అధికారి ఎస్. రాం సుందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వివిధ అభివృద్ధి పనులు, పౌర సదుపాయాలపై ఆయన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.

### హరిత నగరం దిశగా అడుగులు

నగరంలో పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తూ, హరిత దనాన్ని పెంచేందుకు వర్షాకాలం మొదట్లోనే 50 వేల పండ్ల మొక్కలను పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. నగరంలోని 61 సచివాలయాల ద్వారా ప్రతి ఇంటికీ ఒక మొక్క అందజేసేలా కార్యాచరణ రూపొందించాలని, నాటిన ప్రతి మొక్కను సంరక్షించే బాధ్యతను సంబంధిత సిబ్బంది తీసుకోవాలని స్పష్టం చేశారు.

### మౌలిక సదుపాయాల మెరుగుదల

నగరంలోని ప్రతి వీధిలోనూ మౌలిక సదుపాయాల కల్పనపై రాజీ పడకూడదని అధికారులకు స్పష్టం చేశారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా, అదనంగా మరో పది వేల ఇళ్లకు త్రాగునీటి సరఫరా చేసేందుకు తక్షణమే ప్రణాళికలు సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అమృత్ -2 కింద రూ. 66 కోట్లతో ప్రతిపాదించిన రిజర్వాయర్ ద్వారా సుమారు 10 వేల ఎంఎల్డి ల నీరు అందుతుందని, ఈ పథ కాన్ని మరింత విస్తరించి మరో 10 వేల ఎంఎల్డి నీరు సరఫరా అయ్యేలా చూడాలని ఆదేశించారు. ఈ వేసవిలో ఎక్కడా త్రాగునీటికి ఇబ్బంది రాకూడదని, అలాగే నీరు కలుషితం కాకుండా సురక్షిత నీటిని మాత్రమే అందించాలని స్పష్టం చేశారు. నగరంలో పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా ఉండాలని, చెత్త సేకరణ మరియు డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదలపై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు.

### అభివృద్ధి పనులను త్వరగా పూర్తిచేయాలి

ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎన్‌సిఓపి క్రింద చేపట్టిన 5 పనులను, విఎంఆర్‌డిఏ నిధులు, 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టిన పనులను త్వరగా పూర్తి చేయాలని, ముఖ్యంగా జిల్లా సర్వజన ఆసుపత్రి వద్ద రహదారులు, కాలువల నిర్మాణాన్ని యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని చెప్పారు. అదనంగా డ్రెయిన్ల నిర్మాణానికి ప్రస్తుతం జరుగుతున్న సర్వేను ఈ నెలాఖరుకి పూర్తి చేయాలని సూచించారు. అదేవిధంగా నగర పరిధిలో సుమారు 27 కిలోమీటర్ల మేర కొత్తగా సిసి రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలను సిద్ధం చేయాలని ఆదేశించారు. రాత్రి వేళల్లో ప్రజల ఇబ్బందులు కలగకుండా, అన్ని డివిజన్లలో వీధిలైట్లు వెలిగేలా చూడాలని, మరమ్మతులు ఉంటే వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. అవసరం అయితే సౌర దీపాలను ఏర్పాటు చేయడానికి ఉన్న అవకాశాలను పరిశీలించాలని సూచించారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ నిధులతో చేపట్టిన మూడు సామూహిక మరుగుదొడ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలన్నారు. త్రాగునీరు, పారిశుధ్యం, వీధి దీపాలను ఏర్పాటు చేయాల్సిన బాధ్యత మున్సిపల్ యంత్రాంగంపై ఉందని స్పష్టం చేశారు.

### 62 డివిజన్లకు పెంపు

నగరంలో ప్రస్తుతం ఉన్న 50 డివిజన్లను 62 కు పెంచడానికి ప్రతిపాదించినట్లు మున్సిపల్ కమిషనర్ బాలస్వామి తెలిపారు. కొత్త డివిజన్ల ఏర్పాటు విధి విధానాలను వివరించారు. ఈ పెంపు ప్రతిపాదనలను, కొత్త మ్యాప్‌లను సమగ్రంగా ప్రజలకు తెలియజేసి వారి నుంచి సలహాలను, సూచనలను, అభ్యంతరాలను తెలుసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సహేతుక సూచనలు, అభ్యంతరాలను పరిగణలోకి తీసుకొని అవసరమైన మార్పులు చేర్పులు చేయాలని సూచించారు ప్రజలు ఇబ్బంది పడకుండా ఒక డివిజన్ అంతా ఒకే ప్రాంతంలో ఉండేటట్లుగా చూడాలని, జనాభా, సహజ సరిహద్దుల ఆధారంగా విభజించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

### హ్యాపీ స్ట్రీట్స్

నగర ప్రజలకు వినోదాన్ని, ఆహ్లాదాన్ని అందించేందుకు హ్యాపీ స్ట్రీట్ అవ్వైన ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అదే ప్రాంతంలో ఫుడ్ స్ట్రీట్ కూడా ఏర్పాటు చేస్తే సౌకర్యంగా ఉంటుందని ఆయన సూచించారు. అలాగే పట్టణంలో వాయు కాలుష్య నియంత్రణకు తగిన చర్యలు చేపట్టాలని చెప్పారు. వర్షాలు పడేటప్పుడు నగరంలో ఎక్కడా నీరు నిల్వకుండకుండా చూడాలన్నారు. అదేవిధంగా మున్సిపల్ కార్పొరేషన్ అందిస్తున్న సేవలపై ప్రజల్లో సంతృప్తి స్థాయి పెరిగేలా కృషి చేయాలని కలెక్టర్ కోరారు. ఈ సమీక్షా సమావేశంలో మున్సిపల్ కమిషనర్ బాలాస్వామితో పాటు, మున్సిపల్ ఇంజనీర్ ప్రసాద్, డివిజనల్ ఇంజనీర్ శ్రీనివాస్ మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొని, నగరంలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని అధికారులు కలెక్టర్‌కు వివరించారు.

# రాష్ట్ర స్థాయి తైక్వాండో ఛాంపియన్ షిప్ పోటీల పోస్టర్ ఆవిష్కరణ






**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 18 :** రాష్ట్ర స్థాయి తైక్వాండో ఛాంపియన్ షిప్ పోటీల (5వ ఏపీ కప్ ) పోస్టర్‌ను గోవా గవర్నర్ అశోక్ గజపతి దంపతులు, స్పీకర్ అయ్యన్నపాత్రుడు, మంత్రి కొండపల్లి శ్రీనివాస్ , ఎమ్మెల్యే అదితిగజపతిరాజు, ఎమ్మెల్సీ కావలి గ్రీష్మ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఒలింపిక్ , తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షుడు గురాన అయ్యలు , స్టేట్ తైక్వాండో అసోసియేషన్ కార్యదర్శి సీహెచ్ వేణుగోపాలరావు లు మీడియా తో మాట్లాడుతూ మే నెల 5.6,7 తేదీలల్లో విజయనగరం రాజీవ్ స్టేడీయంలో ఈ పోటీలు జరగనున్నట్లు తెలిపారు. తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ మెగా ఈవెంట్‌కు రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 500 మంది క్రీడాకారులు హాజరవుతారని పేర్కొన్నారు. ఈ పోటీల్లో గెలిచిన వాళ్ళు జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధిస్తారన్నారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో టిడిపి పొలిట్ బ్యూరో సభ్యురాలు గంట్యాడ శ్రీదేవి, టిడిపి నాయకులు అవనాపు విజయ్ , బొద్దల నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు

# హుకుంపేట మండల్ పరిషత్‌ను సందర్శించిన శంకర్ రావు మాష్టర్



**హుకుంపేట , ఏప్రిల్ 18 (మనసులో మాట) :** ఏజెన్సీ ప్రాంతంలో తొలి తరం ఉపాధ్యాయుడిగా సేవలందించిన శంకర్ రావు మాష్టర్ శనివారం హుకుం పేట మండల్ పరిషత్ కార్యాలయాన్ని సందర్శించారు. 1967 సంవత్సరం నుంచి ఏజెన్సీ ప్రాంతంలో ఉపాధ్యాయుడిగా పనిచేసిన ఆయన తన కుమారుడితో కలిసి కార్యాలయానికి వచ్చి పర్యటించారు. ఈ సందర్భంగా ఎంపీపీ కూడ రాజు బాబు, వైస్ ఎంపీపీ సూడిపల్లి కొండలరావుతో భేటీ అయిఆ కాలంలోని పరిస్థితులు, జ్ఞాపకాలను వివరించారు. చోడవరం నుంచి హుకుంపేట వరకు "అందాల రాణి" బస్సులో ప్రయాణించి, అప్పట్లో సరైన రహదారులు లేకపోయినా ఏజెన్సీ 11 మండలాల్లో కాలినడకన తిరిగి గిరిజనులకు నిస్వార్థంగా విద్యా సేవలు అందించామని తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో విద్యా వ్యాప్తికి ఆయన చేసిన సేవలను అభినందిస్తూ ఎంపీపీ, వైస్ ఎంపీపీలు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రతి మహిళ స్వయం సమృద్ధి చెందాలి



**- ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి**
**- మండలంలో పలు అభివృద్ధి పనులు ప్రారంభోత్సవం**
**- 47 మంది వివోఏలకు స్మార్ట్ ఫోన్ పంపిణీ**

**దేవరావల్లి , ఏప్రిల్ 18 (మనసులో మాట) :** ప్రతి మహిళా స్వయం సమృద్ధి చెందాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి అన్నారు. మండలంలో శనివారం ఆయన పర్యటించి పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. కొత్తపెంట గ్రామంలో 25 లక్షలతో సిమెంట్ రోడ్డును, ములకలావల్లి గ్రామంలో 36 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్డు, సిసి కాలువలను , ఎం.అలమండ గ్రామంలో 48.42 లక్షల రూపాయల తో నిర్మించిన సిసి రోడ్లు, హైస్కూల్ ప్రహరి గోడ ప్రారంభోత్సవం చేశారు. అనంతరం ఎం. అలమండ లో రైవాడ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పోతల పాత్రు నాయుడు అధ్యక్షతన జరిగిన సమావేశంలో వెలుగులో పనిచేస్తున్న 47 మంది విఓఏలకు ప్రభుత్వం అందించిన ఉచిత స్మార్ట్ ఫోన్లను పంపిణీ చేశారు. మండలంలోని ముగ్గురు ఎస్సీ డ్వాక్రా మహిళలకు ఉన్నతి పథకం ద్వారా మంజూరైన సబ్సిడీ రుణాలను ఎమ్మెల్యే బండారు చెక్కు నమూనా రూపంలో అంద జేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు మాట్లాడుతూ మాడుగుల నియోజకవర్గంలో ప్రజలకు ఇచ్చిన హామీలను తూ..చా తప్పకుండా అమలు చేసి తీరుతానన్నారు. అన్ని గ్రామాలలో పక్కా రోడ్లు నిర్మిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు పెద్దాడ వెంకటరమణ, మండల మహిళా అధ్యక్షురాలు కర్రి పుష్ప, మాజీ మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు చిటిమిరెడ్డి సూర్యనారాయణ, శరఖాన సూర్యనారాయణ, బండారు రామారావు, గొర్లె సన్యాసినాయుడు, చామంతుల వెంకన్న దొర, పిఏసిఎస్ అధ్యక్షులు చామంతుల సన్యాసిరావు (బాలు), గొర్లె గోవింద, పూడి సత్యారావు, ఎస్సి మహిళా అధ్యక్షురాలు కె. జ్యోలా, బర్ల నాయుడు, చిరికి గోవింద, రెడ్డి పైడం నాయుడు, ఆవుగడ్డ కోటిపల్లి నాయుడు, కొమర బాబురావు, గద్రెడ్డి కొండలరావు, కడిమి నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.



# చిట్టంవలస హైడ్రో ప్రాజెక్టు సర్వేలపై ఉద్రిక్తత

- మజ్జివలసలో సర్వే బృందాన్ని అడ్డుకున్న గ్రామస్తులు
- సర్వేలు నిలిపివేయాలని డిమాండ్
- అధికారులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి



**హుకుంపేట , ఏప్రిల్ 18 (మనసులో మాట) :** హుకుంపేట మండలం బూర్జ పంచాయతీ మజ్జివలస పరిసర గ్రామాల్లో చిట్టంవలస హైడ్రో పవర్ ప్రాజెక్టుకు సంబంధించి జరుగుతున్న సర్వేలపై ఉద్రిక్తత నెలకొంది. సర్వే ఆఫ్ ఇండియా, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ అధికారుల బృందం శుక్రవారం రహస్యంగా సర్వే నిర్వహిస్తుండగా గ్రామస్తులు అడ్డుకున్నారు. అనంతరం అధికారులను స్థానిక తహశీల్దార్, పోలీసులకు అప్పగించారు. స్థానికులకు, జిల్లా అధికారులకు సమాచారం ఇవ్వకుండా సర్వేలు ఎలా నిర్వహిస్తున్నారంటూ గ్రామస్తులు ప్రశ్నించారు. ఈ సర్వే బృందంపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో గిరిజన సంక్షేమ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, మాజీ కలెక్టర్ దినేష్ కుమార్ గిరిజనుల అనుమతి లేకుండా ప్రాజెక్టు పనులు, సర్వేలు ఉండవని ఇచ్చిన హామీ ఏమైందని నిలదీశారు. ఇక ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు కిల్లో సురేంద్ర, పొద్దు బాలదేవ్ మాట్లాడుతూ ప్రభుత్వం జారీ చేసిన జీఓలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పెద్ద కంపెనీలకు అడవులు, భూములు అప్ప గించే ప్రయత్నాల్లో భాగంగానే ఈ సర్వేలు జరుగుతున్నాయని ఆరోపించారు. హైడ్రో ప్రాజెక్టును ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని, అవసరమైతే భారీ స్థాయిలో ఆందోళనలు కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో గిరిజన సంక్షేమ మంత్రి, జిల్లా కలెక్టర్ తమ వైఖరిని స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గిరిజన సంఘాల నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పైడితల్లి అమ్మవారి దేవాలయం పునర్నిర్మాణ పనులపై కలెక్టర్ సమీక్ష

### జూన్ 24/జూలై 03 న పునః ప్రారంభానికి చర్యలు



**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 18 :** జిల్లాలో ప్రముఖంగా నిలిచిన శ్రీ పైడితల్లి అమ్మవారి దేవాలయంలో జరుగుతున్న పునర్నిర్మాణ పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ ఎస్. రామ్ సుందర్ రెడ్డి సంబంధిత అధికారులతో శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, దేవాలయ అభివృద్ధి పనులు భక్తులకు మరింత సౌకర్యవంతంగా, భద్రతతో కూడిన వాతావరణంలో జరిగేలా ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని సూచించారు. ముఖ్యంగా దేవాలయ ప్రాంగణం విస్తరణ, క్యూ లైన్ వ్యవస్థ మెరుగుదల, తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్ దీపాల ఏర్పాటు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా గుడి పునర్నిర్మాణ పనులను పూర్తి చేసి జూన్ 24 లేదా జూలై 03 తేదీలలో ప్రారంభించే అవకాశాలను పరిశీలించి తుది నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఉత్తరాయణ కాలంలోనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పనుల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకుండా, నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని, ప్రతి దశను సమగ్రంగా పర్యవేక్షిస్తూ ముందుకు సాగాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పండుగ సందర్భాల్లో భక్తుల రద్దీ అధికంగా ఉండే నేపథ్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, ఆలయ పరిసరాల్లో శుభ్రత మరియు భద్రత చర్యలను మరింత పటిష్టంగా అమలు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో దేవాదాయ శాఖ ఈఓ శిరీష, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులకు ఉచిత పాలిటెక్నిక్ కోచింగ్



**రోలుగుంట , ఏప్రిల్ 18 (మనసులో మాట) :** రోలుగుంట మండల పరిధిలో వెలమ ఉద్యోగుల సంక్షేమ సంఘం ద్వారా గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులకు పాలిటెక్నిక్ లో ఉచిత కోచింగ్ ఇవ్వడం జరుగుతుంది. దీనిలో భాగంగా ఇదే వెలమ ఉద్యోగుల సంక్షేమ సంఘ సభ్యులు అయినటువంటి రోలుగుంట మండలం బుచ్చింపేట గ్రామానికి చెందిన అనిమిరెడ్డి రమణ( వార్డు కార్యదర్శి) వెలమ ఉద్యోగుల సంక్షేమ సంఘం నిర్వహణలో జరుగుతున్న కోచింగ్ సెంటర్ ను సందర్శించి నేటి సమాజంలో విద్య యొక్క అవశ్యకత తెలియజేసి ఈ కోచింగ్ సెంటర్ ను అందరూ సద్వినియోగం చేసుకోవాలని,ఉత్తమమైన ఫలితాలు సాధించాలని ఆకాంక్షిస్తూ పిల్లలందరికీ ఆల్ ది బెస్ట్ తెలియజేసి తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన సుమారు వంద మంది పిల్లలకు పుస్తకాలు, పెన్నులు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వెలమ ఉద్యోగుల సంక్షేమ సంఘం సభ్యులు మరియు వెలమ ఫౌండేషన్ చైర్మన్ రమణమూర్తి, తదితరులు హాజరవ్వడం జరిగింది.

## రెవెన్యూ శాఖపై శాసనసభ్యులు బండారు అసంతృప్తి

### ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తున్నారని ఆవేదన



**కె. కోటపాడు , ఏప్రిల్ 18 (మనసులో మాట) :** ఆంధ్ర ప్రదేశ్ ప్రజలకు అన్ని విధాల సౌకర్యాలు కల్పించి అభివృద్ధి చేస్తున్న కూటమి ప్రభుత్వం, రెవెన్యూ శాఖ యంత్రాంగం ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తుందో అన్న ఆందోళన కలుగుతుందని మాజీ మంత్రి, మాడుగుల శాసన సభ్యులు బండారు సత్యనారాయణమూర్తి ఆవేదన వ్యక్తం చేశారు. 'కార్యకర్త అధినేత 'అను కార్యక్రమంలో భాగంగా కార్యకర్తలు తన గ్రామాలలో లోటుపాట్లను ప్రభుత్వం నుంచి వస్తున్న అభివృద్ధి ఫలా లను అందుతున్నది, లేనిది స్వయంగా ఈ కార్యక్రమంలో తెలియపరిచేందుకు ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఏర్పాటు చేసిన మంచి కార్యక్రమంలో కార్యకర్తలు నాయకులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ అత్యధికంగా రెవెన్యూ శాఖపై అనేక ఫిర్యాదులు నాకు వస్తున్నాయని చిన్న సమస్య కూడా పరిష్కరించకుండా ఏదో కొర్రి వేసి ప్రజలను పంపిస్తూ తిరిగి మా దగ్గరకు వచ్చేటట్లు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెవెన్యూ శాఖ పట్ల ప్రజలకు కార్యకర్తలకు కూడా అసంతృప్తి వ్యక్తం చేస్తూ, రెవెన్యూ శాఖ ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకొస్తున్నారని అన్నారు. ఈ సమస్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, వర్కింగ్ ప్రెసిడెంట్ లోకేష్, రెవెన్యూ మంత్రి, రెవిన్యూ శాఖ చీఫ్ సెక్రటరీ, దీనిపై స్పందించి ప్రజా దర్బార్ లో వస్తున్న సమస్యలను పరిష్కరించే విధంగా కాన్ఫెన్సీ పరిధిలో జిల్లా కలెక్టర్ ఆర్డీవో రెవెన్యూ శాఖ సమన్వయంతోఈ సమస్యలు పరిష్కరించే తప్ప ప్రజల్లో మనకున్న అపోహ తొలగదని బండారు అన్నారు. ప్రభుత్వం ప్రజల స్పందన బాగుందని ఇలాంటి తరుణంలో ఇలా oటి సమస్యలైనా అధికారులు పరిష్కరించి నట్ల యితే ప్రభుత్వానికి ఎంతో మంచి పేరు వస్తుం దని ఎమ్మెల్యే బండారు ఆశ భావం వ్యక్తం చేశారు.

## ఈవీఎం గోదామును తనిఖీ చేసిన కలెక్టర్



**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 18 :** ఎన్నికల నిర్వహణలో కీలక పాత్ర పోషించే ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల (ఈవీఎం) భద్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, ప్రతినెల నిర్వహించే తనిఖీలలో భాగంగా శనివారం జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి నెల్లిమర్లలో ఉన్న ఈవీఎం గోదాంను పరిశీలించారు. ఈ సందర్భంగా గోదాంలో అమలు చేస్తున్న భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల పర్యవేక్షణ, అగ్నిమాపక పరికరాల సిద్ధత, 24 గంటల భద్రతా సిబ్బంది విధులు తదితర అంశాలను కలెక్టర్ సమగ్రంగా పరిశీలించారు. గోదాంలో ఉన్న ఈవీఎంలను నియమావళి ప్రకారం సురక్షితంగా నిల్వ చేయాలని, ఎలాంటి లోపాలు లేకుండా పర్యవేక్షణ కొనసాగించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో విశ్వాసం పెంపొందించడానికి ఈవీఎంల భద్రత అత్యంత ముఖ్యమని కలెక్టర్ పేర్కొన్నారు. గోదాం నిర్వహణలో నిబంధనలు కచ్చితంగా పాటిస్తూ పారదర్శకతను కాపాడాలని అధికారుల కు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సాగర్, తహసీల్దార్ శ్రీకాంత్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## హుకుంపేట గ్రంథాలయానికి కార్యదర్శి ఆకస్మిక సందర్శన



**హుకుంపేట , ఏప్రిల్ 18 (మనసులో మాట) :** మండల కేంద్రంలోని స్థానిక శాఖా గ్రంథాలయాన్ని ఉమ్మడి విశాఖపట్నం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బుర్రి కుమా ర్ రాజు శనివారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భం గా గ్రంథాలయంలోని రికార్డులను పరిశీలించి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచనలు చేశారు. అలాగే స్వచ్ఛ్ ఆంధ్ర--స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి, వాటికి నీరు పోశారు. ఈ సందర్భంగా పాఠకులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి ప్రకృతిని పరిరక్షించాలని, మొక్కల వల్ల స్వచ్ఛమైన గాలి లభించి ఆరోగ్యం మెరుగు పడుతుందని తెలిపారు. గ్రంథాలయంలో పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని, ప్రతి ఒక్కరూ గ్రంథాలయాన్ని సందర్శించి పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రంథాలయ శాఖాధికారి సత్యవతి, గ్రంథా లయ సిబ్బంది, పాఠకులు పాల్గొన్నారు

## అశోక్ గజపతి రాజు ను కలిసిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు



నర్సీపట్నం , ఏప్రిల్ 18 (మనసులో మాట) : విజయనగరం: ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు విజయనగరం లోని గజపతి రాజుల నివాసాన్ని సందర్శించారు. గోవా గవర్నర్ పూసపాటి అశోక్ గజపతిరాజు ఆహ్వానం మేరకు ఆయన నివాసానికి చేరుకున్న స్పీకర్ కుటుంబ సభ్యులకు రాజవంశీయులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా అశోక్ గజ పతిరాజు తన నివాసంలో స్పీకర్ అయ్యన్న పాత్రుడు దంపతులకు, వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేకంగా విందు ఏర్పాటు చేశారు. ఈ మర్యాదపూర్వక భేటీలో స్పీకర్ సతీమణి చింతకాయల పద్మావతి, కుమారుడు మరియు టీడీపీ పట్టణ అధ్యక్షుడు చింతకాయల రాజేష్, ఆయన సతీమణి దివ్యశ్రీలు పాల్గొన్నారు. ఇరు కుటుంబాల మధ్య ఈ కలయిక ఎంతో ఆత్మీయంగా సాగింది. ఈ సందర్భ ంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు అశోక్ గజపతి రాజుకు ప్రపంచ ప్రసిద్ధి గాంచిన విశాఖ జిల్లా ఏటికొప్పాక హస్తకళా బొమ్మలను బహుమతిగా అందజేశారు.



## వయోజన విద్యా కేంద్రాల ప్రారంభం



హుకుంపేట , ఏప్రిల్ 18 (మనసులో మాట) : మండలం లోని జిల్లాల్లో వయోజనులకు విద్య అందించేందుకు ఆపిల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం ప్రారంభమైంది. బొడ్డాపుట్టు, బిజ్జపల్లి, అమూరు తదితర 10 గ్రామాలను దత్తత తీసుకున్న ఈ సంస్థ, 16 నుంచి 60 సంవత్సరాల మధ్య చదువుకోలేని వారికి రాత్రి వేళల్లో రెండు గంటల పాటు తరగతులు నిర్వహిస్తోంది. ప్రతి గ్రామంలో ఒక స్థానిక ఉపాధ్యాయుడిని ఎంపిక చేసి, ఎలూరులో లిటరసీ ఇండియా ట్రస్ట్ ద్వారా శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం బిజ్జపల్లి గ్రామంలో వయోజన విద్యా కేంద్రాన్ని ఆపిల్ ట్రస్ట్ చైర్మన్ తీళ్ల అప్పలస్వామి ప్రారంభిం చారు.

ఈ సందర్భంగా బోర్డులు, పలకలు, చార్జింగ్ లైట్లు వంటి అవసరమైన సామగ్రిని అందజేశారు. ప్రాజెక్ట్ అధికారులు దోబు, ఇంద్రవేణి, ఉపాధ్యాయులు, గ్రామస్తులతో కలిసి దీపప్రజ్వ లన చేసి కార్య క్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్య క్రమం ఈరే ఫెలోషిప్ ట్రెజరర్ మత్యరాజు సమక్షం లో జరిగింది. ముఖ్య అతి థిగా బిజ్జవల్లి గ్రామ అధ్యక్షుడు భీమారాజు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కార్యకర్తలుకు అండగా టిడిపి



చీడికాడ , ఏప్రిల్ 18 (మనసులో మాట) : కార్యకర్తలుకు అండగా తెలుగుదేశం పార్టీ ఉంటుందని రాష్ట్ర టిడిపి కార్యదర్శి బండారు అప్పలనాయుడు అన్నారు మండలంలో వరహాపురం గ్రామంలో శనివారం కార్యకర్త అధినేత కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న బండారు అప్పలనాయుడు మాట్లాడుతూ వరహాపురంలో సర్పంచ్ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి బలపరిచిన గెలుపే ధ్యేయంగా పని చేయాలన్నారు ఇప్పుడు నుంచే కార్యకర్తలు నాయకులు కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ఇంటింటికి తిరిగి వివరించాలని ఆయన కోరారు గ్రామంలో నాయకులు కార్యకర్తలు సమిష్టిగా పనిచేయాలని కోరారు రాబోయే సర్పంచు ఎంపీటీసీ ఎన్నికల్లో టిడిపి జెండా ఎగరవేయాలని గ్రామ టిడిపి నాయకులను కోరారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్ష కార్యదర్శులు పోతల చిన్నంనాయుడు పంచాద దాలినాయుడు కోణం రిజర్వాయర్ ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ కోట్యాడ చిన్నంనాయుడు గ్రామ టిడిపి నాయకులు పోతుబంటి రాజుబాబు దొడ్డి వెంకటరమణ తాటికొండ శీను సిమ్మి నాయుడు రామరాజు దేముడు నాయుడు పాల్గొన్నారు

### జిల్లా స్థాయి కర్రసాము,కత్తి సాము పోటీల్లో

# మునగపాక మండలం ఘన విజయం

### - ఘనంగా ముగిసిన నాల్గవ జిల్లా స్థాయి కర్ర సాము కత్తి సాంబ పోటీలు

మునగపాక , ఏప్రిల్ 18 (మనసులో మాట) : అట్టహాసంగా ముగిసిన 4వ జిల్లా అనకాపల్లి జిల్లా కర్ర సాము మరియు కత్తి సాము అసోసియేషన్ ఆధ్వ ర్యంలో నిర్వహించిన 4వ జిల్లా స్థాయి కర్ర సాము, కత్తి సాము ఛాంపియన్‌షిప్-2026 శనివారం మునగపాక మండలం తిమ్మరాజుపేటలోని డా విన్సీ ఇంటర్నేషనల్ స్కూల్ వేదికగా ఘనంగా ముగిసాయి. కర్ర సాము & కత్తి సాము మార్షల్ ఆర్ట్స్ ఫెడరేషన్ పర్యవేక్షణలో జరిగిన ఈ పోటీలలో జిల్లాలోని 11 మండలాల నుండి సుమారు 136 మంది క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

**మునగపాక మండలం అగ్రస్థానం:**

ఉత్కంఠభరితంగా సాగిన ఈ పోటీలలో మునగపాక మండలం సమష్టి ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది. అచ్యుతాపురం మండలం ద్వితీయ స్థానంలో నిలవగా, పరవాడ మండలం తృతీయ స్థానంతో సరిపెట్టుకుంది.

**మెరిసిన డా విన్సీ విద్యార్థులు:**

మునగపాక మండలం ప్రథమ స్థానంలో నిలవడంలో తిమ్మరాజుపేటలోని డా విన్సీ ఇంటర్నేషనల్ స్కూల్ కీలక పాత్ర పోషించింది. ఆ పాఠశాల విద్యార్థులు వివిధ విభాగాల్లో అద్భుత ప్రదర్శన చేసి 21 పాయింట్లతో



పాఠశాలల విభాగంలో జిల్లా స్థాయిలోనే మొదటి స్థానంలో నిలిచి సత్తా చాటారు. గోల్డ్ మెడల్ సాధించిన వారు యువిక ,సాయి వివన్ ,పి సాత్విక్ ,వర్ణిక నీల. సిల్వర్ మెడల్ సాయి ధార్మిక దీక్షిత ఎం అరుష్ సాధించారు ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, అంతరించిపోతున్న పురాతన యుద్ధ కళలను భావి తరాలకు అందించడమే లక్ష్యంగా ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ సభ్యులు, పాఠశాల ప్రిన్సిపల్ గారు యాజమాన్యం మరియు క్రీడాకారులు పాల్గొన్నారు. గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులను ఫెడరేషన్ కమిటీ సభ్యులతో పాటుగా డావిన్సీ అంతర్జాతీయ పాఠశాల ప్రిన్సిపల్ అభినందిస్తూ బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. అంతేకాకుండా ఈరోజు విజయవాడ వారిచే స్నేహ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో అద్భుతమైన పాటలతో అలరించారు. తల్లిదండ్రులు కూడా ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొని వారిని అభినందించారు ..

## మాతా శిశు ఆరోగ్య కేంద్ర సమస్యలు వెంటనే పరిష్కరించాలి : ఐటీడీఏ పీవో ఆదిత్య వర్మ

### సేరుబయలలో చెరువు పూడికతీత పనులకు శంకుస్థాపన

పాడేరు రూరల్ , ఏప్రిల్ 18 (మనసులో మాట) : మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని పాడేరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఆదిత్య వర్మ అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం ఆయన కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి, అక్కడి పరిస్థితులను పరిశీలించారు. బాలింతలు, గర్భిణీ స్త్రీలతో ముచ్చటించి వారికి అందుతున్న సేవలపై ఆరా తీశారు. తనిఖీలో విద్యుత్, ప్లంబింగ్, నీటి సరఫరా వంటి పలు సమస్యలు ఉన్నట్లు గుర్తించి, సంబంధిత అధికారులను పిలిచి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. గర్భిణీలు, శిశువులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. ఇక స్వర్ణాంధ్ర--స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పాడేరు మండలం సేరుబయల గ్రామంలో ప్రధాన చెరువుకు మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి తో కలిసి జలహారతి ఇచ్చి పూడికతీత పనులకు శంకుస్థాపన చేశారు. చెరువు పరిసరాలను శుభ్రపరిచి, గ్రామంలో మొక్కలు నాటారు. "100



రోజుల జలధార" కార్యక్రమంపై గ్రామస్తులకు అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జీసీసీ డైరెక్టర్ బుర్ర నాగరాజు, ఎంపీపీ రత్నకుమారి, ఎంపీడీవో తేజరతన్, వైద్యులు, హాస్పిటల్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతే ఆరోగ్యానికి మార్గం..ఆసుపత్రులను పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా ఉంచాలి : డాక్టర్ జగన్ మోహన్

కురుపాం , ఏప్రిల్ 18 (మనసులో మాట) : పరిశుభ్రత, పర్యావరణ సమతుల్యతకై స్వచ్ఛతా కార్యక్రమాల్లో అందరూ భాగస్వాములు కావాలని వైద్యారోగ్యశాఖ స్వచ్ఛ ఆంధ్ర జిల్లా నోడల్ అధికారి మరియు ఎన్.సి.డి, పి ఓ డాక్టర్ టి. జగన్ మోహనరావు పిలుపు నిచ్చారు. రావివలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఆవరణలో శనివారం స్వచ్ఛ-ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. నోడల్ అధికారి వైద్య బృందంతో కలిసి ఆసుపత్రి ఆవరణలో పిచ్చి మొక్కలను తొలగించి పరిశుభ్ర పర్చారు. మొక్కలు నాటి నీరు పోశారు. ఆసుపత్రి ఆవరణలో గతంలో నాటిన మొక్కల పెరుగుదలపై పరిశీలించారు. పిహెచ్సీలో బయో మెడికల్ వ్యర్థాల నిర్వహణ, టాయిలెట్ల శుభ్రతపై పరిశీలించారు. అనంతరం అందరిచే స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కార్యక్రమంలో డాక్టర్ జగన్ మోహన్ మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా ఏప్రిల్ నెల సారాంశం జలం – జీవం అని, జీవనాధారానికి నీరు అత్యంత ప్రాముఖ్యమని, నీటి ఆవశ్యకత, సంరక్షణపై అవగాహన పెంపొందించాలన్నారు. నీటిని వృథాచేయకుండా, నీటి నిల్వలు లేకుండా, దోమల పెరుగుదల నివారించేందుకు కార్యాచరణ చేయాలన్నారు. ఆరోగ్య కేంద్రంలో బయో వ్యర్థాలను నిర్దిష్ట పద్ధతుల్లో నిర్వహించి పరిశు



భ్రంగా ఉంచుకోవాలన్నారు. ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటడం, పెంపకం, చెట్లు సంరక్షణ లతో ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొంటుందని రోగులకు ఎంతో ప్రశాంతత నిస్తుందని అన్నారు. పి.హెచ్.సి ముస్తాబు కార్యక్రమం ఇందుకు ఎంతగానో దోహదపడుతుందన్నారు. పర్యావరణానికి హానికరం కాని జీవనశైలిని అవలంబించడం తద్వారా వ్యాధులు ప్రబలకుండా మెరుగైన ఆరోగ్యం సొంతం చేసుకోవచ్చని వీటిపై ప్రజల్లో అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ కె. కీర్తి, ఆరోగ్య పర్యవేక్షకులు ఎస్.ఎస్ ప్రకాష్, ఎం. సన్యాసమ్మ, డిప్యూటీ డి.ఎం. గిరిబాబు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన సామాజిక తనిఖీ ప్రజావేదిక



**దేవరాపల్లి , ఏప్రిల్ 18 (మనసులో మాట) :** మండలంలోని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కు సంబంధించి 2024- 25 ఆర్థిక సంవత్సరంలో 18వ విడత సామాజిక తనిఖీ ప్రశాంతంగా ముగిసింది. శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో జరిగిన ఈ సామాజిక తనిఖీ వేదిక సమావేశంలో 27 పంచాయితీల నుంచి సుమారుగా 20 వేల రూపాయలు రికవరీ సొమ్మును గుర్తించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ ఎం ఎస్. రవీంద్ర, డివివో డి.వి. శ్రీలత, అంబుడ్స్ మెన్ బి. వేణుగోపాల్, పిడి బి. శ్రీనివాసరావు, ఎస్ ఆర్ పి లు బి. దాసు, సిహెచ్. రామచంద్ర, ఇంచార్జ్ ఎంపీడీవో కిరణ్ వరప్రసాద్, ఏపీఓ రుక్మిణిదేవి, ఈసీ కె. వెంకటేష్, టిఏలు లక్ష్మణరావు, ఎర్నాయుడు సత్యనారాయణ ఉన్నారు.

## నీటివనరులను కాపాడుకోవడం అందరి భాద్యత : ఎంపిడిఓ



**ఎస్.రాయవరం , ఏప్రిల్ 18 (మనసులో మాట) :** మనకునన్న నీటివనరులను సంరక్షించుకోవటం మన అందరిభాధ్యత అని, నీటినివృధాచేయవద్దని ఎస్. రాయవరం ఎంపిడిఓ పి. మీనాకుమారి సూచించారు. "స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర"కార్యక్రమంలో భాగంగా మండలంలోని జెవిపాలెం గ్రామంలో ఉపాధి కూలీలతో ఆమె సమావేశమయ్యారు. జలం-జీవం నినాదంతో చేపడుతున్న కార్యక్రమాలను ఈసందర్భంగా వివరించారు. నీటివనరులను వృధాచేయవద్దని, నీటిసంరక్షణ కోసం ప్రతిఒక్కరూ కృషిచేయాలన్నారు. మండలంలోని అన్నిగ్రామాల్లో శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించినట్లు ఎంపిడిఓ మీనాకుమారి తెలిపారు.

## నిరాశ్రయులకు దుప్పట్లు పంపిణీ

**విశాఖ సిటీ , ఏప్రిల్ 18 (మనసులో మాట) :**పెద వాల్తేర్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నిరాశ్రయుల వసతి గృహంలో గల వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. రెడ్ క్రాస్ సొసైటీ విశాఖ చైర్మన్ బాల సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సోషల్ వర్కర్ ఎం.డి.కె.అబ్దుల్లా, సీనియర్ పాత్రికేయులు రామకృష్ణ మహాపాత్రో, సినీ కథా రచయిత సనరా వంశీ, రెడ్ క్రాస్ సొసైటీ నిరాశ్రయుల వసతిగృహం మేనేజర్ మురళి చేతుల మీదుగా దుప్పట్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ రెడ్ క్రాస్ సొసైటీ నిరాశ్రయుల వసతి గృహం ద్వారా ఎంతోమంది వృద్ధులకు, అనాధలకు అండగా నిలుస్తూ, వారికి ఆశ్రయం కల్పిస్తుందని పేర్కొన్నారు.

మతిస్థిమితం లేనివారికి, అనారోగ్యంతో ఉన్న వృద్ధులకు పూర్తిస్థాయిలో వైద్యం అందిస్తూ, వారి బోగోగులను చూసుకుంటూ, వారు పూర్వ స్థితికి వచ్చేవరకు ఎంతో సేవ చేస్తుందని కొనియాడారు. ఈ సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ విశాఖ చైర్మన్ బాల సతీష్, అలాగే ఈ షెల్టర్ మేనేజర్ మురళి సేవలను ప్రశంసించారు.

# 27న ఏయూ శతాబ్ది ఉత్సవ ముగింపు వేడుకలకు ఉపరాష్ట్రపతి హాజరు

ఒకటి తరువాయి

**విశాఖ సిటీ , ఏప్రిల్ 18 (మనసులో మాట) :** ఈ నెల 27న ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకలకు ఉపరాష్ట్రపతి, గవర్నర్, ముఖ్యమంత్రి ఇతరులు వస్తున్నారని, ఉత్సవాల నిర్వహణకు సమగ్ర ఏర్పాట్లు చేయాలని, విజయవంతం చేసేందుకు ప్రణాళికాయుత చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం.అభిషిక్త్ కిశోర్ పేర్కొన్నారు. శతాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకల నిర్వహణపై ఏయూ వీసీ జి.పి. రాజశేఖర్, జేసీ గొబ్బిళ్ల విద్యాధరిలతో కలిసి జిల్లా అధికారులు, యూనివర్సిటీ అధికారులతో శుక్రవారం ఏయూ సెనేట్ హాలులో సంయుక్త సమీక్షా సమావేశం నిర్వహించారు. పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. వర్చ్యువల్ గా పాల్గొన్న రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, కాలేజియేట్ ఎడ్యుకేషన్ కమిషనర్ భరత్ గుప్తా పలు అంశాలపై అధికారులకు సూచనలు చేశారు. చెక్ లిస్టు ప్రకారం అన్ని ఏర్పాట్లూ చేసుకోవాలని సూచించారు. ఈ క్రమంలో ముందుగా ఏయూ తరఫున చేయబోయే కార్యక్రమాలను, ప్రాథమిక ప్రణాళికలను వీసీ జీజీ రాజశేఖర్ వివరించారు. ముగింపు వేడుకులను ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో నిర్వహించడానికి నిర్ణయించామని, సుమారు 25 వేల మంది భాగస్వామ్యం కానున్నారని, ఆ రోజు మధ్యాహ్నం 4.00 గంటల నుంచి కార్యక్రమం జరుగుతుందని వెల్లడించారు. దీనికి సంబంధించిన ఇన్చార్జి అధికారులను నియమించామని చెప్పారు. ఉప రాష్ట్రపతి, సచిన్ తెండూల్కర్ ముఖ్య అతిథులుగా విచ్చేస్తున్నారని తెలిపారు.జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ మాట్లాడుతూ వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు రెండు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. అడ్వైజరీ (సలహా) కమిటీలో యూనివర్సిటీ పూర్వ విద్యార్థులు, స్థానిక ప్రజాప్రతినిధులు సభ్యులుగా ఉంటారని, వర్కింగ్ (నిర్వహణ) కమిటీ జిల్లా యంత్రాంగం, యూనివర్సిటీ అధ్యాపకులతో సమన్వయంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. ముగింపు వేడుకలకు భారత ఉపరాష్ట్రపతి, రాష్ట్ర ముఖ్యమంత్రి, గవర్నర్, ఉప ముఖ్యమంత్రి, ఐటీ శాఖ మంత్రి, సచిన్ తెండూల్కర్ హాజరుకానున్న నేపథ్యంలో ప్రోటోకాల్, భద్రతా ఏర్పాట్లను కట్టుదిట్టంగా అమలు చేయాలని అధికారులకు చెప్పారు. వివిఐపీల రాక, బస, భద్రత అంశాల్లో ఎటువంటి లోపాలు లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

విద్యార్థులు, తల్లిదండ్రులు, సాధారణ పౌరులు మధ్యాహ్నం 2:00 గంటలకే తమకు కేటాయించిన స్థానాల్లో కూర్చునేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. వీవీఐపీలు వచ్చే లోపు విద్యార్థుల కోసం ప్రత్యేక సైడ్ స్టేజ్‌పై సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం 100 సంవత్సరాల చరిత్రను ప్రపంచానికి చాటిచెప్పేలా ఈ శతాబ్ది ఉత్సవాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా కలెక్టర్ గుర్తు చేశారు.వేదిక ఇన్చార్జులు, గ్రీన్ రూమ్ ఇన్చార్జి అధికారులు చాలా జాగ్రత్తగా ఉండాలని, చెక్ లిస్టు ప్రకారం అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. కార్యక్రమ నిర్వహణకు సంబంధించిన మినిట్ టు మినిట్ షెడ్యూల్ తయారు చేయాలని జేసీకి చెప్పారు. ప్రధాన వేదిక, గ్యాలరీలు, సీటింగ్ ఏర్పాట్లు పక్కాగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గ్యాలరీల్లోనే కాకుండా ప్రధాన వేదిక పరిసరాల్లో, బీచ్ రోడ్లోని ఏయూ కన్వెన్షన్ హాలులో, బీచ్ రోడ్లో ప్రత్యేక ఎల్.ఈ.డి. స్క్రీన్లు ఏర్పాటు చేయాలని సూచించారు. పార్కింగ్ ఏర్పాట్లు పక్కాగా ఉండాలని, వెహికల్ పాసులు, ఇతర పాసుల విషయంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎలక్ట్రికల్ సేఫ్టీ, వైద్య పరమైన ముందస్తు చర్యలు తీసుకోవాలని, ఆధునిక సదుపాయాలు కలిగిన అంబులెన్సులను సిద్ధంగా ఉంచాలని చెప్పారు. ప్రతి అంశంపైనా సునిశిత పరిశీలన ఉండాలని, సూక్ష్మ స్థాయి అంశాలను పరిగణనలోకి తీసుకొని ప్రణాళికలు సిద్ధం చేయాలని, భద్రతా పరమైన ఏర్పాట్లు పటిష్టంగా ఉండేలా చూసుకోవాలని చెప్పారు. జిల్లా యంత్రాంగం, ఏయూ అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ సూచించారు.

# 20న శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామి చందనోత్సవానికి పకడ్బందీ ఏర్పాట్లు

**- భక్తులకు అసౌకర్యం కలగకుండా ప్రత్యేక చర్యలు**
**- చందనోత్సవానికి సర్వం సిద్ధం : జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్**

**విశాఖ సిటీ , ఏప్రిల్ 18 (మనసులో మాట) :** సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామి అత్యంత ప్రతిష్టాత్మకమైన చందనోత్సవం వేడుకలకు జిల్లా యంత్రాంగం, దేవస్థానం మరియు పోలీస్ శాఖ సంయుక్తంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాయని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ వెల్లడించారు. శనివారం సాయంత్రం ఆయన సింహాచలం దేవస్థానం లో చందనోత్సవం ఏర్పాట్లను జీవీఎంసీ కమిషనర్, జాయింట్ కలెక్టర్ విద్యాధరి , విఎంఆర్డీఏ కమిషనర్ తేజ్ భరత్, సింహాచలం దేవస్థానం జె.వెంకట రావు తో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ ఈ ఏడాది సుమారు రెండు లక్షల మంది భక్తులు స్వామివారిని దర్శించుకుంటారని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. చందనోత్సవం రోజున తెల్లవారుజామున 4 గంటలకు తొలి పూజ అనంతరం భక్తులకు దర్శనాలు ప్రారంభమవుతాయన్నారు. సాయంత్రం 6:00 గంటల కల్లా దర్శనాల ప్రక్రియను పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ఇప్పటికే ఆన్‌లైన్ ద్వారా 300, 1000,1500 రూపాయల కేటగిరీలలో సుమారు 40,000 టికెట్లను విక్రయించడం జరిగిందాని, మిగిలిన భక్తులందరికీ ఉచిత దర్శనం కల్పించనున్నామని వెల్లడించారు. కొండ పైకి భక్తులను తరలించడానికి 100 ప్రత్యేక బస్సులను ఉచితంగా ఏర్పాటు చేశామన్నారు . ప్రైవేట్ వాహనాలను కొండ పైకి అనుమతించమని. భక్తులు తమ వాహనాలను ఫుట్ హిల్స్ వద్ద కేటాయించిన 32 పార్కింగ్ ప్రదేశాలలో నిలిపివేసి, దేవస్థానం బస్సుల ద్వారా కొండ పైకి చేరుకోవాలని కోరారు. భక్తుల సౌకర్యార్థం క్యూ లైన్ల దూరాన్ని తగ్గించారనీ,. ఎండ, వానల నుండి రక్షణ కోసం క్యూ లైన్ల పొడవునా( కెనోపి )నీడ ఏర్పాటు చేశా మన్నారు .తిరుమల, విజయవాడ దేవస్థానాల నుండి వచ్చిన అనుభవజ్ఞులైన సిబ్బందితో క్యూ లైన్లను వేగంగా కదలడానికి చర్యలు



చేపట్టామన్నారు. భక్తులు తమ మొబైల్ ఫోన్లను కొండ పైకి తీసుకురావడానికి అనుమతి లేదన్నారు. భక్తులు తమకు కేటాయించిన నిర్ణీత సమయ స్లాట్ లలోనే దర్శనానికి రావాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. నకిలీ టికెట్ లు తెస్తే చట్టపరంగా చర్యలు తీసు కుంటామన్నారు. భక్తుల సౌకర్యార్థం శాశ్వత ప్రాతిపదికన షెడ్లు, ఫుట్ ఓవర్ బ్రిడ్జీలు, రాంపులను నిర్మించామన్నారు. ఉచిత ప్రసాదం, మంచినీరు, అన్నదాన వితరణ చేసే సంస్థలకు ప్రత్యేక డ్యూటీ పాస్‌లను జారీ చేశామని తెలిపారు. ప్రోటోకాల్ ప్రకారం ప్రభుత్వం నిర్ణయించిన అతి కొద్ది మందికి (సుమారు 500 మందికి) మాత్రమే ఉదయం 5గంటల లోపు అంతరాలయ దర్శనానికి అనుమతి ఉంటుందనీ. ఆ తర్వాత అందరికీ సాధారణ దర్శనాలే కొనసాగుతాయని స్పష్టం చేశారు. జిల్లా యంత్రాంగం, పోలీస్ మరియు దేవస్థానం సిబ్బంది ఒకే టీమ్‌గా పనిచేస్తూ ఉత్సవాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేస్తున్నారని, భక్తులు అధికారులకు సహకరించాలని కోరారు.





# ఎమ్మెల్యే లోకం నాగ మాధవి కృషి ఫలించింది

**- ఇనామ్ భూములపై రైతులకు శాశ్వత యాజమాన్య హక్కులు కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు**



**నెల్లిమర్ల , ఏప్రిల్ 18 (మనసులో మాట) :** నెల్లిమర్ల నియోజకవర్గం ప్రజల చిరకాల కోరికను నెరవేరుస్తూ, అసెంబ్లీ సాక్షిగా ఎమ్మెల్యే లోకం నాగ మాధవి వినిపించిన గళానికి ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. ఇనామ్ భూముల్లో సాగు చేసుకుంటున్న రైతులకు, నివాసం ఉంటున్న సామాన్యులకు ఎదురవుతున్న ఇబ్బందులను ఆమె ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లగా, తాజాగా ప్రభుత్వం ఆ భూములను 'ప్రోహిబిటెడ్ లిస్ట్' (సెక్షన్ 22-ఏ) నుండి తొలగిస్తూ చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది.

**అసెంబ్లీలో ఎమ్మెల్యే లేవనెత్తిన అంశాలు:**

ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో లోకం నాగ మాధవి ఇనామ్ భూముల సమస్యపై గట్టిగా గళం ఎత్తారు. దశాబ్దాలుగా ఆ భూముల్లో నివసిస్తున్నా, సాగు చేస్తున్నా రైతులకు ఎటువంటి పట్టాలు లేవని, దీనివల్ల కనీసం పెళ్లిళ్లకో లేదా ఇతర అవసరాలకో బ్యాంకు అప్పులు కూడా దొరకడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే 'అన్నదాత సుఖీభవ' వంటి పథకాలు కూడా వీరికి అందడం లేదని, వారికి తక్షణమే న్యాయం చేయాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**ప్రభుత్వ నిర్ణయం - నియోజకవర్గానికి చేకూరే లబ్ధి:**

ఎమ్మెల్యే విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం, మెమో నెం: REV01-LANA/214/2026, తేదీ: 17-04-2026 ద్వారా కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వుల ప్రకారం: విలేజ్ సర్వీస్ ఇనామ్ భూములు (చాకలి, మంగలి, వడ్రంగి, కమ్మరి మొదలైనవి) ఇప్పుడు పూర్తిస్థాయిలో ఫ్రీ హోల్డ్ భూములుగా మారనున్నాయి. గతంలో నిలిపివేసిన రిజిస్ట్రేషన్ ప్రక్రియను తిరిగి ప్రారంభిస్తూ ప్రభుత్వం మినహాయింపునిచ్చింది. విజయనగరం జిల్లా వ్యాప్తంగా దాదాపు 956.33 ఎకరాలలిఇనామ్ భూములకు ఈ వెసులుబాటు కల్పించబడింది.దీనివల్ల ఇకపై ఇనామ్ భూములకు పట్టాదార్ పాస్ పుస్తకాలు లభిస్తాయి, క్రయ విక్రయాలకు మార్గం సుగమం అవుతుంది మరియు రైతులకు ప్రభుత్వ పథకాలన్నీ వర్తిస్తాయి. సామాన్య ప్రజల బాధలను అర్థం చేసుకుని, అసెంబ్లీలో సమర్థవంతంగా మాట్లాడి, కేవలం కొద్ది రోజుల్లోనే ప్రభుత్వంతో సానుకూల జీవో విడుదల చేయించిన ఎమ్మెల్యే లోకం నాగ మాధవి కి నియోజకవర్గ రైతులు మరియు ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నారు. ఈ నిర్ణయం వేలాది కుటుంబాల జీవితాల్లో వెలుగు నింపుతుందని వారు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించాలి : ప్రగడ నాగేశ్వరావు



**యలమంచిలి టౌన్ , ఏప్రిల్ 18 (మనసులో మాట) :** తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరావు అధ్యక్షతన ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావు హాజరయ్యారు. అనంతరం ప్రజా దర్బార్ నిర్వహించి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రగడ నాగేశ్వరావు మాట్లాడుతూ ఈనెల 20వ తేదీన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జన్మదిన సందర్భంగా నియోజవర్గంలో ఉన్న తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరూ ఈ జన్మదినం వేడుకను ఘనంగా నిర్వహించాలని అన్నారు. అదేవిధంగా ఈనెల 23వ తేదీన నారా చంద్రబాబు నాయుడు యలమంచిలి నియోజకవర్గంలో కంపెనీ శంకుస్థాపన నిమిత్తం విచ్చేయుచున్నారని ఆ పర్యటనకు కూడా తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరూ విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గొర్లె శివన్నారాయణ మూర్తి, లాలం భరత్, ఇత్తంశెట్టి సన్యాసినాయుడు, పీల తులసీరామ్, గవర కార్పోరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు రాజాన సూర్య నాగేశ్వరరావు, జిల్లా అధికార ప్రతినిధి దాడి రమేష్, ప్రధాన కార్యదర్శి ఆదారి ఆదమూర్తి, క్లస్టర్ ఇంచార్జ్ కరణం రవికుమార్, సేనాపతి రాజా మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# రోలుగుంట మండలంలో సెన్సస్ ట్రైనింగ్ ద్వితీయ దశ ప్రారంభం



**రోలుగుంట , ఏప్రిల్ 18 (మనసులో మాట) :** మండల కేంద్రమైన రోలుగుంటలో సెన్సస్ (జనగణన) నిర్వహణకు సంబంధించి ద్వితీయ బ్యాచ్ శిక్షణ కార్యక్రమం ఎంపీడీవో నాగేశ్వర రావు ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించబడింది. ఈ శిక్షణలో మండల పరిధిలోని ఎన్యుమరేటర్లు మరి యు సూపర్వైజర్లు పాల్గొన్నారు. శిక్షణలో భాగంగా గృహాల గణన విధానం,జనాభా వివరాల సేకరణ ,డేటా నమోదు ప్రక్రియ, ఆన్లైన్ అప్లికేషన్ వినియోగం వంటి అంశాలపై అధికారుల ద్వారా వివరణాత్మకంగా అవగా హన కల్పించారు. ఖచ్చిత మైన సమాచార సేకరణ ఎంత ముఖ్యమో, ప్రతి ఇంటిని చేరుకోవడం ద్వారా నిజమైన గణాంకాలు సాధ్యమవుతాయని సూచించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, సెన్సస్ కార్యక్రమం దేశ అభివృద్ధికి కీలకమని, అందరూ బాధ్యతాయుతంగా తమ విధులను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. శిక్షణలో పాల్గొన్న సిబ్బంది సందేహాలను నివృత్తి చేసి, ప్రాక్టికల్ డెమోలను కూడా చూపించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నాగేశ్వరరావు తో పాటు ఆయా పంచాయతీల కార్యదర్శులు సచివాలయం సిబ్బంది మరియు మండల స్థాయి అధికారులు, సిబ్బంది మరియు సంబంధిత విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# కళాశాలలో స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర




**చోడవరం , ఏప్రిల్ 18 (మనసులో మాట) :** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం మూడు యూనిట్లు విద్యార్థులచే శనివారం స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు నీటి సమృద్ధ ఆంధ్రప్రదేశ్ అంశం పట్ల అవగాహన సదస్సు నిర్వహించారు .ప్రిన్సిపాల్ పి.కిరణ్ కుమార్ సదస్సు ప్రారంభించి వాటర్ పాజిటివ్ ఆంధ్రప్రదేశ్ అంశం పట్ల వివరించారు . "ఆంధ్రప్రదేశ్ లో నీటి సమృద్ధి నిల్వలు వాటి వినియోగం" అంశం గురించి విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించారు . కళాశాల ప్రాంగణంలో ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ, వాన నీరు, వాడకం నీటి ఇంకుడు గొయ్యిల ఏర్పాటు ఆవశ్యకత, వర్షానుకూల మొక్కలు పెంపకం వంటి విషయ పరిజ్ఞానం కలిగించారు . ఇదే కాన్సెప్ట్ పట్ల పోస్టర్ ప్రజంటేషన్ చేయించారు . కార్యక్రమంలో విజేతలైన విద్యార్థులుకు సీనియర్ ఉపన్యాసకులు వి.అప్పల నాయుడు, కృష్ణా రావు బహుమతులు అందజేశారు. హెచ్ఓడి మల్లిబాబు, నారాయణ మూర్తి ,ఎన్ఎస్ఎస్ పీఓలు డి.మాల్యాద్రి, బి.పిచ్చమ్మ, జ్యోతి , లక్ష్మి మంగమ్మ తదితరులు పాల్గొన్నారు

# పల్లాకు అభినందనలు వెల్లువ



**గాజువాక , ఏప్రిల్ 18 (మనసులో మాట) :** రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా రెండవసారి నియమితులైన గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావుకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.రాష్ట్ర నలుమూలల నుంచి పార్టీ సీనియర్ నేతలు,వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు గాజువాక పార్టీ కార్యాలయానికి వచ్చి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఈ క్రమంలో అనకాపల్లి జిల్లా టిడిపి అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు,అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ,గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర,రాష్ట్ర కార్యదర్శి కే.రత్నకుమారి,నూకాంబిక ఆలయ కమిటీ డైరెక్టర్ పొలిమేర ఆనంద్ కుమార్ తదితరులు పల్లాను ఘనంగా సన్మానించారు.

బీసీ సామాజిక వర్గం నుంచి గొప్ప నాయకుడిగా ఎదిగి,రాష్ట్ర పార్టీ అధ్యక్ష స్థాయికి వెళ్లడం ఉమ్మడి విశాఖ జిల్లాల ప్రజల అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు.నిగర్వి, సౌమ్యులు, నిస్వార్థ రాజకీయాలకు నిలువుటద్దంగా ఉంటూ అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ కష్టాల్లో ఉన్నవారికి అండగా నిలుస్తూ నేడు పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా సేవలందిస్తుండడం అభినందనీయమని పేర్కొన్నారు.భవిష్యత్తులో కూడా ఆయన మరింత ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా నూకాంబిక అమ్మవారి చిత్రపటం, ప్రసాదాన్ని పల్లాకు అందజేశారు.కార్యక్రమంలో కాయల ప్రసన్న,కురాకుల భారతి తదితరులు పాల్గొన్నారు.

## మునగపాకలో శరవేగంగా నిర్మాణం అవుతున్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం



**మునగపాక , ఏప్రిల్ 18 (మనసులో మాట) :** మండల కేంద్రం మునగపాక బైపాస్ రోడ్డు పక్కన నిర్మాణం అవుతున్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ పనులు శర వేగంగా సాగుతున్నాయి. సుమారు ఐదు కోట్ల రూపాయలతో నిర్మాణ పనులు చేపట్టిన నిర్వాహకులు గ్రామంలోని, ఇతర గ్రామాల నుండి నిధులు సేకరించి, ఈ ప్రాంతంలోనూ చిరస్థాయిగా నిలిచిపోయే విధంగా దేవాలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. గ్రామంలోని ప్రతి ఒక్కరు తమకు తోచిన విధంగా దేవాలయ నిర్మాణంలో మా భాగస్వామ్యం ఉండాలని కోరికతో దాతృత్వం ప్రకటిస్తున్నారు. అనకాపల్లి జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు, ఆర్ ఇ సి ఎస్ మాజీ చైర్మన్ బొడ్డేడ ప్రసాద్ సారధ్యంలో గ్రామంలోని పెద్దలు కమిటీగా ఏర్పడి ఈ గుడి నిర్మాణం పై ప్రత్యేకమైన శ్రద్ధ కనబరుస్తున్నారు. ఈ వెంకటేశ్వర స్వామి దేవాలయం నిర్మాణం పూర్తి అయితే మునగపాక మండలంలోని అనేక గ్రామాల ప్రజలు శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడానికి వీలుగా నిర్మాణం చేపడుతున్నారు. మరికొన్ని రోజుల్లో ఆలయ నిర్మాణం పూర్తయి మునగపాకలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకునే అవకాశం కనిపిస్తుంది.

## గరుడాద్రి వైకుంట వెంకటేశ్వర స్వామి ఆలయంలో మహా అన్న ప్రసాదం వితరణ వితరణ ఉచిత వైద్య శిబిరం



**గాజువాక , ఏప్రిల్ 18 (మనసులో మాట) :** 65 వ వార్డు బానోజీ తోట వాంబే కాలనీ గరుడాద్రి కొండపై వెలసిన శ్రీదేవి భూదేవి సమేత వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రతి శనివారం నిర్వహించే అన్న ప్రసాద వితరణ వెంకటేశ్వర చారిటబుల్ ట్రస్ట్ వారి సహకారంతో ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్ దొడ్డి రమణ నేతృత్వంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హైందవ దళిత సేన వ్యవస్థాపకులు మట్టి కొయ్య పోతురాజు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఉత్తర ఆంధ్రలో ఉత్తర ముఖముగా వెలసిన గరుడాద్రి వెంకటేశ్వర స్వామి ఆలయం ఇది రెండవది ఉత్తర ద్వారములో స్వయంభుగా వెలసిన ఆలయం భక్తులు కోరిన కోరికలు తీర్చే స్వామి వెంకటేశ్వర స్వామి. స్వామివారికి ఏడు వారాలు ముడుపులు కట్టి ఎనిమిదవ వారం మొక్కు తీర్చుకున్న వారికి స్వామివారి కరుణ కటాక్షాలు వారిపై ఉంటాయని భక్తులు ప్రగాఢ నమ్మకం. ఈ కార్యక్రమంలో విజయకుమార్ నాయక్ నేషనల్ వైస్ చైర్మన్ హ్యూమన్ రైట్స్అసోసియేషన్ ఫర్జస్టిస్, జీవన్ జ్యోతి,పూడి శాంతి,పప్పలఆదిలక్ష్మి, గొరుసు రామలక్ష్మి,తిప్పలస్వాతి, కుమారి,పద్మ, పెంటకోటరాజు, బి.వెంకటేశ్,ఉషారాణి మరియు ఆలయ కమిటీ సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఇటుక తయారీ దారులకు ఎన్టిపిసి సహకారం ఎప్పుడూ ఉంటుంది

**- ఎన్టిపిసిసి జిఎం ఐస్కాంత జెన**
**- అధికారులను కలిసిన ఫ్లయాస్ బ్రిక్ యూనియన్ నాయకులు**



**అనకాపల్లి రూరల్ , ఏప్రిల్ 18 (మనసులో మాట) :** జిల్లాలో ఉన్న ఫ్లయాస్ బ్రిక్ పరిశ్రమ ద్వారా ఉపాధి పొందుతున్న ఔత్సాహికులకు ఎన్ టి పి సి సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని పరవాడ ఎన్టిపిసి చీఫ్ జనరల్ మేనేజర్ ఐస్కాంత జెన తెలిపారు. శనివారం జిల్లా ఫ్లయాస్ బ్రిక్ (సిమెంట్ ఇటుక) సంక్షేమ కమిటీ సభ్యులు ఎన్ టి పి సి అధికారులను మర్యాదపూర్వకంగా కలిసి, తమ సమస్యలను విన్నవించారు. ఆర్థిక ఇబ్బందులలోకొట్టుమిట్టాడుతూ, చిన్న చిన్న ఇటుక బట్టి ఉపాధిదారులకు అందరికీ ఫ్లయాస్ (రామెటీరియల్)ను టన్ను ను తక్కువ ధరలకే అందజేయాలని విన్నవించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు ఎన్టిపిసి అధికారులతో మాట్లాడుతూ ఫ్లయాష్ బ్రిక్ యూనిట్స్ కి ఎన్టిపిసి 2024 లో ఎం ఎస్ టి పోర్టల్ లో ఎం ఎస్ ఎం లో నమోదు చేసుకున్న యూనిట్ లను ఆధారంగా చేసుకొని 20 రూపాయలకు ఒక టన్ను ఫ్లయాస్ ఇవ్వడం జరిగిందన్నారు. పాత టెండర్లలో రెండు వందల పైచిలుకు యూనిట్లు ఉన్నాయని, అవగాహన లేక, ఆర్థిక సమస్యలు కారణంగా కేవలం 30 యూనిట్లు వారు మాత్రమే టెండర్ వేయగలిగారని, దీంతో మిగిలిన యూనిట్ ల వారు ఇబ్బందులకి గురయ్యామన్నారు. ఎన్ టి పి సి కంపెనీ నిబంధనలు సవరించి అందరికీ అందుబాటులో ఉండేటట్టు సహకరించాలని కోరుతూ అధికారులు దృష్టికి తీసుకువచ్చారు.(డి ఐ సి జి) జిల్లా పరిశ్రమల కార్పొరేషన్ జనరల్ మేనేజర్ ఎం ప్రసాద్ యూనియన్ సభ్యులతో కలసి వచ్చి బ్రిక్ ఇండస్ట్రీ దారులు పడుతున్న ఇబ్బందులను ఎన్టిపిసి అధికారులు దృష్టికి స్వయంగా తీసుకువచ్చారు. ఎన్ కౌంటర్లు టి పి సి అధికారులు ఢిల్లీ లెవెల్లో మాట్లాడి మొత్తము యూనిట్లు వారందరికీ కావలసినంత రా మెటీరియల్ ఇచ్చుటకు ఉన్నతాధికారుల అనుమతికి పెట్టి ఉన్నామని, వారు వెంటనే అనుమతులు మంజూరు చేశారని ఎన్టిపిసి అధికారులు తెలిపారు. అలాగే నాలుగు రూపాయలు ఎన్ టి పి సి, ఐదు రూపాయలు జీఎస్టీ, ఓనర్లు టన్ను ఒక్కంటికి 9 రూపాయలు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఎంపీపీసీ అధికారులు మంచిగా స్పందించడం పట్ల ఇండస్ట్రీ ఓనర్లు హర్షం వ్యక్తం చేస్తూ, ఎన్టిపిసి అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఇటుక ఇండస్ట్రీ కమిటీ అధ్యక్ష, కార్యదర్శి శివబాబునాయుడు, పొలమరశెట్టి సూర్య దివాకర్(సూరిబాబు) అధికారులతో మాట్లాడుతూ చిన్న చిన్న యూనిట్ల యజమానులు ఎన్టిపిసి నుంచి రా మెటీరియల్ అందక నష్టపోయారన్నారు. గత కొంత కాలంగా అధికారుల దృష్టికి మా సమస్యలు తీసుకొచ్చామని అందుకు అధికారులు మంచిగా స్పందించి మా సమస్యను పరిష్కరించారని, మా కుటుంబాలలో వెలుగును నింపారని, మరొక మారు అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇకపై నాణ్యతకు, పరిమాణానికి ప్రాధాన్యత ఇస్తామని ఈ సందర్భంగా కమిటీ నాయకులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్టిపిసి అధికారులతో పాటు డిస్ట్రిక్ట్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ జిఎం ప్రసాద్, అనకాపల్లి జిల్లా ఫ్లయాస్ బ్రిక్ ఓనర్ అసోసియేషన్ నాయకులు శివ శంకరరావు, కొండలరావు, కే నాయుడు, సిరి శ్రీనివాసరావు, రామ్ రెడ్డి విజయ్ కృష్ణ, సూరిబాబు, ప్రసాద్, అప్పారావు, అర్జునరావు, సభ్యులు పాల్గొన్నారు.

# పంచాయితీ లో ప్రత్యేక అధికారులు ప్రత్యేకతను చాటాలి : ఎమ్మెల్యే బోనెల



**పార్వతీపురం , ఏప్రిల్ 18 (మనసులో మాట) :** ప్రత్యేక అధికారులు పంచాయతీ కార్యదర్శులతో సమన్వయం చేసుకుంటూ పాలనలో తమ ప్రత్యేకతను చాటాలని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర పిలుపునిచ్చారు. శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సర్పంచ్ లు పదవీకాలం ముగియడంతో వారి స్థానంలో నియమితులైన ప్రత్యేక అధికారులతో, ఎంపీడీవో కే సత్యం తో కలసీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్లుగా అప్పటి ప్రభుత్వ నిర్వాకం వలన సర్పంచులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని, పల్లెల్లో అభివృద్ధి నిలిచి పోయిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పల్లెలు ప్రగతి బాటన పట్టాయని, కోట్లాది రూపాయల వ్యయంతో గ్రామాలలో రహదారులు, కాలువలు వంటి అభివృద్ధి పనులు ఊపందుకున్నాయని అన్నారు. ఈ పరిస్థితులలో సర్పంచుల పదవీకాలం ముగియడంతో ప్రభుత్వం మళ్ళీ ఎన్నికలు నిర్వహించే వరకు గ్రామాలలో ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభమైందని అన్నారు. ప్రభుత్వ చిత్తశుద్ధిని అవగాహన చేసుకుని ప్రత్యేక అధికారులందరూ స్థానిక నాయకులతో సమన్వయం చేసుకుని ఆరోగ్యం పారిశుధ్యం ,వీధి దీపాల నిర్వహణపై శ్రద్ధ చూపాలని అన్నారు. గ్రీన్అంబాసిడర్ల వ్యవస్థను వినియోగించి, చెత్త శుద్ధి కేంద్రాల నిర్వహణ బలోపేతం చేసి, గ్రామాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలని అందుకు తమ సహకారం ఎల్లవేళలా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కే సత్యం, ఏఎంసీ చైర్మన్ గొట్టాపు గౌరీ, ప్రత్యేక అధికారులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ నివారణతోనే సంపూర్ణ ఆరోగ్యం తాసిల్దార్ త్రివేణి

**డుంబ్రిగూడ , ఏప్రిల్ 18 (మనసులో మాట) :** ప్లాస్టిక్ నివారణతో సంపూర్ణ ఆరోగ్యమని స్థానిక తాసిల్దార్ త్రివేణి చెప్పారు. ఇక్కడి మండలంలోని పర్యాటక కేంద్రమైన చాపురాయి జలవిహారిలో ప్లాస్టిక్ నివారణ పారిశుధ్యం పై, ఎస్ఎ ఎస్ ఎ ప్రోగ్రాం ద్వారా శనివారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యాటక ప్రాంతాల్లో సందర్శించే పర్యాటకులు వాడే ప్లాస్టిక్ వ్యర్థాలను బహిరంగ ప్రదేశాల్లో పారే నీటిలో పడేయకుండా నిర్వాహకులు ఏర్పాటు చేసిన డస్ట్ బిన్ లో వెయ్యాలన్నారు. తద్వారే చూపరులకు స్థానికులకు ఆరోగ్యకరమైన వాతావరణం కలుగుతుందన్నారు. అనంతరం ప్లాస్టిక్ నివారణ పై ప్రతిజ్ఞను చేశారు. ఈ కార్యక్రమంలో అరకు సర్కిల్ ఫారెస్ట్ రేంజర్ కోటేశ్వరరావు, ఆర్ ఐ బిపిఎం రాజు రెవిన్యూ సిబ్బంది, ఫారెస్ట్ సిబ్బంది స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



# మహిళా రిజర్వేషన్ - డిలిమిటేషన్ బిల్లులను అడ్డగించిన కాంగ్రెస్ వైఖరిపై పల్లా ధ్వజం

## మోదీ సంస్కరణలకు టీడీపీ సంపూర్ణ మద్దతు



గాజువాక , ఏప్రిల్ 18 (మనసులో మాట) : మహిళలకు న్యాయం చేసే, దేశానికి సమాన ప్రతినిధిత్వం కల్పించే కీలక బిల్లులను కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రతిపక్షం అడ్డుకోవడం దురదృష్ట కరమని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్, డిలిమిటేషన్ బిల్లులపై ప్రతిపక్షం తీసుకున్న వైఖరిని ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లా డుతూ మహిళలకు లోక్‌సభలో 33 శాతం రిజర్వేషన్ ఇవ్వడం, అదే సమయంలో పార్లమెంట్ సీట్లను 50 శాతం పెంచడం ఒకే దిశలో తీసుకున్న సరైన నిర్ణయమన్నారు. ఇప్పటివరకు రాజకీయాల్లో మహిళలకు తగిన అవకాశాలు లభించలేదు. ఇప్పుడు సీట్లు పెంచుతూ రిజర్వేషన్ ఇవ్వడం వల్ల ఎవరికి నష్టం లేకుండా మహిళలకు అవ కాశం కలుగుతుంది అని చెప్పారు. డిలిమిటేషన్‌పై ఉన్న సందేహాలను కూడా పల్లా నివృత్తి చేశారు. జనాభా ఆధారంగా మాత్రమే సీట్లు పెరగవు. ప్రతి రాష్ట్రానికి సమానంగా సుమారు 50 శాతం సీట్లు పెరుగుతాయి. అందువల్ల దక్షిణ రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందన్న భయం అవసరం లేదు అని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్‌ను ఉ దాహరణగా చూపుతూ, ప్రస్తుతం ఉన్న సుమారు 25 లోక్‌సభ స్థానాలు భవిష్యత్తులో దాదాపు రెండింతలు పెరిగే అవకాశం ఉందన్నారు. ఇది అన్ని రాష్ట్రాలకు సమానంగా అవకాశాలు కల్పించే విధానం అని వివరించారు. మహిళా సాధికారతలో టీడీపీ ముందుండే పార్టీ అని పల్లా గారు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వం లోనే స్థానిక సంస్థల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలు చేసి దేశానికి మార్గదర్శ కంగా నిలిచా మని గుర్తుచేశారు. దేశ ప్రయో జనాల కోసం ఈ సంస్కరణలను తీసుకువచ్చిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి పల్లా శ్రీనివాస రావు కృతజ్ఞతలు తెలిపారు. మహిళ లకు, రాష్ట్రాలకు న్యాయం చేసే దిశగా తీసుకున్న ఈ నిర్ణయాలు స్వాగతించదగ్గవని అన్నారు. అదే విధంగా, జనాభా ఆధారంగా మాత్ర మే సీట్ల పునర్విభజన జరిగితే దక్షిణ రాష్ట్రాలకు నష్టం కలిగే అవకాశం ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పిన అంశం సత్యమని పల్లా పేర్కొన్నారు. ప్రతిపక్షం ఈ బిల్లులను అడ్డుకోవడం ద్వారా దేశానికి నష్టం కలిగించిందని విమర్శించారు. మహిళల హక్కులు, రాష్ట్రాల సమాన అవకాశాల కోసం టీడీపీ ఎప్పటికీ కట్టుబడి ఉ ంటుందని, ఈ అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తామని పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు.

# టిడిపిలో పలువురు చేరిక



నక్కపల్లి , ఏప్రిల్ 18 (మనసులో మాట) : పలువురు నాయకులు కార్యకర్తలు హోం మంత్రి అనిత సమక్షంలో శనివారం టిడిపిలో చేరారు.నక్కపల్లి మండలంలోని అమలాపురం గ్రామానికి చెందిన సుమారు 60 మంది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈరోజు తెలుగుదేశం పార్టీలో చేరారు. నక్కపల్లి టోల్ ప్లాజా సమీపంలోని జాస్ హోటల్ వద్ద జరిగిన కార్యక్రమంలో హోంమంత్రి వంగలపూడి అనిత వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పట్ల ఆకర్షితులై కార్యకర్తలు పార్టీలో చేరడం సంతోషకరమని తెలిపారు. ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో పాయకరావుపేట తెలుగుదేశం పార్టీ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గింజల లక్ష్మణరావు, కురందాసు నూకరాజు, ఏసీఎస్ అధ్యక్షుడు కొప్పిశెట్టి బుజ్జి, అయినంపూడి అప్పలరాజు, ఎరిపిల్లి అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

# నూకాంబిక జాతర మహోత్సవాలలో అబ్బురపర్చిన స్వరాభిషేక కార్యక్రమం


**జన సంద్రం గా మారిన అనకాపల్లి ఎన్టీఆర్ మైదానం**



అనకాపల్లి ప్రతినిధి , ఏప్రిల్ 18 (మనసులో మాట) : రాష్ట్ర పండుగ గా గుర్తింపు పొందిన అనకాపల్లి నూకాం బిక అమ్మవారి జాతర మహోత్సవాలు పురస్కరించుకొని నిర్వహించిన వివిధ సాంస్కృతిక, స్వరాభిషేక కార్యక్రమాలు అబ్బురపరిచాయి. స్థానిక ఎన్టీఆర్ గ్రౌండ్ లో నెల రోజులు పాటు అమ్మవారి జాతర మహోత్సవాలలో భాగంగా వివిధ సాంస్కృతిక, కళా ప్రదర్శనలు కదురమ్యంగా జరుగుతు న్నాయి. ఈ కార్యక్రమాలు ఒకదానికి మించి మరొకటి అన్నట్టు అద్భుత ప్రదర్శనలతో ప్రేక్షకులను మంత్ర ముగ్ధ లను చేశాయి. కాగా విశాఖపట్నం కూచిపూడి ఆర్ట్స్ అకాడమీ కళాకారులు చే నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం గాయకులు ధనుం జయ్, లిప్సిక ఆధ్వర్యంలో నిర్వహించిన "స్వరాభిషేకం" కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వారు ఆలపించిన భక్తి గీతాలు భక్తులను పరవచింపజేశాయి. అమ్మవారి మహిమను ప్రతిబింబించే విధంగా ఆలపించిన మధురమైన పాటలు ఊర్రూతలూగించాయి. ముందుగా అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి, టిడిపి యువ నాయకులు బండారు అప్పలనాయుడు, అనకాపల్లి తెలుగుదేశం పార్టీ ఇంచార్జి పీలా గోవింద సత్యనారాయణ, రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర, గాయని గాయకులు ధనుంజయ్, లిప్సిక తదితరులు అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తదనంతరం ముఖ్య అతిథులు చే గాయనీ గాయకులను శాలువాలతో సత్కరించి అమ్మవారి చిత్రపటాలను అందజేశారు. అలాగే కూచిపూడి ఆర్ట్స్ అకాడమీ కళాకారులకు కూడా ప్రశంసా పత్రాలు అందజేశారు. ఆధ్యాత్మికత, భక్తి భావం, కళల సమ్మేళనం గా సాగిన నూకాంబిక అమ్మవారి జాతర మహోత్సవాలు విజయవంతంగా అవడం పట్ల శాసనసభ్యుల కొణతాల రామకృష్ణ అభినందనలు తెలియజేస్తూ నిర్వహకులకు శాలువాలు కప్పి, అమ్మవారి చిత్రపటాలు అందజేసి సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో దేవస్థాన చైర్మన్ పీలా నాగశ్రీను, దేమునిగుమ్మం వెంకటేశ్వర స్వామి దేవస్థాన మాజీ చైర్మన్ లు తిమ్మాపాత్రుని చక్రవర్తి, సకాల గోవింద, మాజీ కార్పొరేటర్ మాదంశెట్టి చినతల్లి నీలబాబు తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ సౌకర్యం అంతరాయం కలగకుండా, చెట్లను తొలగిస్తున్న సిబ్బంది





అనంతగిరి , ఏప్రిల్ 18 (మనసులో మాట) : అల్లూరి జిల్లా అనంతగిరి మండలంలో అనంతగిరి నుండి మేడ పార్తి వరకు చెట్లను తొలగించిన సిబ్బంది సకాలంలో విద్యుత్ సౌకర్యం అన్ని గ్రామాలకు విద్యుత్ సరాపర అందుబాటులో ఉండేటందుకు ఎటువంటి ఆంతర్యం కలగకుండా ఉండడం కోసం శనివారం సి జె సి యం మరియు గ్రేడ్ 2 సిబ్బందితో కొంతమంది కూలీలు పెట్టుకొని గ్రూపులుగా ఏర్పడి చెట్లు తుప్పలను తొలగించారు అనంతగిరి మండలం లో కొన్ని మారుమూల పంచాయితీలు గుమ్మ పెద్ద బిడ్డ లుంగపర్తి వానాసి వేంగడా పైనంపాడు పంచాయితీలకు విద్యుత్తు సౌకర్యం కల్పించే ఒకే లైను కావడంతో వర్షాకాలం భారీ భారీ వర్షాలు పడి గాలి వానలకు చెట్లు కొమ్మలు విరిగి వైర్ల మీద పడి అప్పుడప్పుడు విద్యుత్ సరాపర నిలిచిపోతున్నా కారణంగా విద్యుత్ సరఫరా నిలిచిపోతున్నందున సమస్యలను గుర్తించి అటువంటి సమస్య పునరావృతం కాకుండా ఉ ండేటందుకు ముందస్తు జాగ్రత్త పాటిస్తూ అనంతగిరి ఏపీ ట్రాన్స్ కో ఎ ఈ కె శ్రీనివాసరావు ఆదేశాల మేరకు చెట్లు తుప్పలు తొలగిస్తూ (జంగిల్ కటింగ్) చేస్తున్నామని లైన్ మెన్ సూకూరు నారాయణ మూర్తి సోమల నర్సింగ్ రావు దూరు అజిత్ కుమార్ ధూరు పూర్ణా కుమార్ కొర్ర పోదోమ్ తెలిపారు

# వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు దాసు అనారోగ్యంతో మృతి పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పాల్గుణ



దుంబ్రిగూడ , ఏప్రిల్ 18 (మనసులో మాట) : మండలంలోని కొల్లాపూటు పంచాయితీ ముస్నీ గుడ గ్రామానికి చెందిన వైసిపి మండల మాజీ అధ్యక్షుడు చిక్కుడు మల్లేశ్వరరావు పెదనాన్న అయిన సీనియర్ నాయకుడు చిక్కుడు. దాసు అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. విషయాన్ని తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే శెట్టి. పాల్గుణ మృతుడి స్వగ్రామానికి వెళ్లి దాసు పార్థివ దేహాన్ని పంచ కప్పి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్నిస్తూ ఓదార్చు నీ చ్చారు. ఆయన వెంట వైఎస్ఆర్సిపి మండల సీనియర్ నాయకులు కృష్ణారావు, సింహాచలం, లీగల్ అడ్వైజర్ మురళీకృష్ణ, మాజీ సర్పంచ్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో స్వచ్ఛభారత్



**ఎలమంచిలి టౌన్ , ఏప్రిల్ 18 (మనసులో మాట) :** కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి నెల మూడో శనివారం జరిగే స్వచ్ఛభారత్ కార్యక్రమం కుమ్మ యిగుండం పార్కులోచేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక కొమ్మాయిగూడెం చెరువు వద్ద పార్క్ లో చెరువు పరిసరాలలో చెత్తను తొలగించి చుట్టూ పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి శానిటేషన్ కార్యక్రమాలు చేయడం జరిగింది. అనంతరం కమీషనర్ బాకూరి ప్రసాద్ రాజు మాట్లాడుతూ చెరువు పరిసరాలను మరియు పార్క్ ను పరిశుభ్రంగా ఉంచాలని చెరువుల్లో ఎటువంటి వ్యర్థాలు వేసిన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. అనంతరం మానవహారం గా ఏర్పడి అక్కడి వాకర్స్ మరియు ఇతర పబ్లిక్ , మరియు మెప్మా సిబ్బంది , సచివాలయ సిబ్బంది చే కమిషనర్ గారు స్వచ్ఛత ప్రతిజ్ఞను చేయించడం జరిగింది. అనంతరం 13 సచివాలయాల పరిధిలో ఉన్న స్కూళ్లలో, మరియు కాలేజీల్లో పై పేర్కొన్న అంశంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ పల్లా శ్రీనివాసరావు, సిఎంఎం పద్మావతి,మేనేజర్ విజయకుమార్ , మెప్మా సిబ్బంది, మునిసిపల్ సిబ్బంది, మరియు సచివాలయ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# విశాఖలో హైకోర్టు న్యాయమూర్తుల గృహ నిర్మాణాలకు శంకుస్థాపన

- భూమి పూజ చేసిన సీజే జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్
- వేద మంత్రోచ్ఛరణలు, శాస్త్రోక్త పూజలు
- క్రతువులో భాగస్వామ్యమైన హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ రవినాథ్ తిల్హరి, జస్టిస్ రవి చీమలపాటి

**విశాఖ సిటీ , ఏప్రిల్ 18 (మనసులో మాట) :** విశాఖపట్టణంలోని ఎండాడ పరిధిలో ఐదెకరాల స్థలంలో నిర్మించతలపెట్టిన హైకోర్టు న్యాయమూర్తుల అతిథి గృహ నిర్మాణాలకు రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ శనివారం శంకుస్థాపన చేశారు. వేద మంత్రోచ్ఛరణలు, శాస్త్రోక్త పూజల నడుమ సహచర న్యాయమూర్తులు జస్టిస్ రవినాథ్ తిల్హరి, జస్టిస్ రవి చీమలపాటిలతో కలిసి భూమి పూజ నిర్వహించారు. అనంతరం మీట నొక్కి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. సహచర న్యాయమూర్తులతో పాటు గునపం పట్టుకొని, సిమెంట్ వేసి నిర్మాణాలకు అంకురార్పణ చేశారు. ఇతర పూజా క్రతువులను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం



భూమిపూజ చేసిన ప్రాంతం నుంచి సాగర తీరాన్ని వీక్షించారు. కొండపై భాగం నుంచి కనిపించే పరిసరాలను పరిశీలించారు. నిర్మాణ ప్రక్రియలు, ఇతర అంశాలకు సంబంధించిన ప్రాథమిక వివరాలను కోర్టు, జిల్లా అధికారులను అడిగి తెలుసుకున్నారు. హౌజిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి చిన్నంశెట్టి రాజు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సన్యాసినాయుడు, ఫస్ట్ ఏడీజే వెంకటరమణ, జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్, పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, వీఎంఆర్డీఏ కమిషనర్ తేజ్ భరత్, భీమిలి ఆర్డీవో సంగీత్ మాధుర్, ఇతర న్యాయమూర్తులు, కోర్టు అధికారులు, వివిధ విభాగాల జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.హౌ

### హైకోర్టు న్యాయమూర్తులకు ఆత్మీయ సత్కారం

శంకుస్థాపన క్రతువు అనంతరం కొండ దిగువ భాగంలో ఏర్పాటు చేసిన వేదిక వద్దకు హైకోర్టు న్యాయమూర్తులు చేరుకున్నారు. జిల్లా కోర్టులో పని చేసే న్యాయమూర్తులు, జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్, ఇతర అధికారులతో ఏర్పాటు చేసిన తేనీటి విందులో పాల్గొన్నారు. జిల్లాకు చెందిన న్యాయమూర్తులు, అధికారులతో వారు బృంద చిత్రాలు దిగారు. ఈ క్రమంలో ప్రధాన న్యాయమూర్తిని, ఇతర న్యాయమూర్తులను జిల్లా కోర్టు న్యాయమూర్తులు, అధికారులతో పాటు జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్, పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చి, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆత్మీయంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు.





# గాజువాక హైస్కూల్ లో మహిళా సాధికారత దినోత్సవం



**గాజువాక , ఏప్రిల్ 18 (మనసులో మాట) :** గాజువాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగే సెమినార్ లో మహిళలు వారి హక్కులు సమాజము – కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత 50 మంది మహిళా ఉపాధ్యాయునిలు మరియు పాఠశాల ఎస్ఎంసి మహిళ ప్రతినిధులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ అధ్యక్షతన జరిగిన సెమినార్లో ముఖ్య వక్తలుగా గాజువాక పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ పార్థసారధి జీవీఎంసీ 67వ వార్డు కార్పొరేటర్ పల్లా శ్రీనివాసరావు మరియు జన విజ్ఞాన వేదిక విశాఖపట్నం జిల్లా ఉపాధ్యక్షులు మరియు గాజువాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యా కమిటీ ప్రతినిధి డాక్టర్ లక్ష్మణ స్వామి పాలూరు తదితరులు మాట్లాడారు. ఈ సెమినార్ లో వివిధ అంశాలపై చర్చ మరియు మహిళల యొక్క వాస్తవిక భావనలు తో పాటు వారి కుటుంబ సభ్యులు మరియు ప్రభుత్వాలు నుండి మహిళలు ఆశిస్తున్నా అంశాలు కూడా చర్చినిచ్చారు పాఠశాల విద్యా కమిటీ ప్రతినిధి డాక్టర్ లక్ష్మణ స్వామి కోఆర్డినేట్ చేసారు.

# ప్రభుత్వ పాఠశాలలే విద్యార్థుల 'భవితకు' పునాదులు

## మొయిద గ్రామంలో బడి పిలుస్తోంది కార్యక్రమంలో భారీ ర్యాలీ

**నెల్లిమర్ల , ఏప్రిల్ 18 (మనసులో మాట) :** పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు ప్రభుత్వ పాఠశాలలే సరైన వేదికలని, తల్లిదండ్రులు తమ పిల్లలను సర్కారీ బడుల్లోనే చేర్పించాలని ఎంపీడీవో కె. రామకృష్ణ రాజు, ఎంఈఓలు యు.ఎన్.ఎన్. మూర్తి, ఎస్. త్రినాధ రావు పిలుపునిచ్చారు. శనివారం ప్రభుత్వ ఆదేశాల మేరకు నెల్లిమర్ల మండలం లోని మొయిద గ్రామంలో 'బడి పిలుస్తోంది' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, గ్రామస్తుల భాగస్వామ్యంతో గ్రామంలో భారీ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా అధికారులు తల్లిదండ్రులతో మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న సౌకర్యాల గురించి



వివరించారు: విద్యార్థుల శారీరక, మానసిక మరియు వైజ్ఞానిక వికాసానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. నాణ్యమైన విద్యతో పాటు ఉచిత భోజనం, పుస్తకాలు, యూనిఫాంలను ప్రభుత్వం అందిస్తోందన్నారు 'తల్లికి వందనం' పథకం ద్వారా విద్యార్థుల తల్లులకు ఆర్థిక సహాయం అందుతుందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

### ప్రవేశాలపై అవగాహన

ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా నేడు ప్రభుత్వ పాఠశాలలు రూపుదిద్దుకున్నాయని, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల బోధన విద్యార్థులకు ఎంతో మేలు చేస్తుందని అధికారుల బృందం అవగాహన కల్పించింది. ఈ కార్యక్రమంలో ఈఓపీఆర్డీ శంకర్ జగన్నాథం, మొయిద ఉన్నత పాఠశాల హెచ్ఎం బేతా లక్ష్మి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న మహిళలకు శక్తి యాప్ అవగాహన : తమ్మినేని అమ్మాజీ



**ఆముదాలవలస , ఏప్రిల్ 18 (మనసులో మాట) :** శ్రీకాకుళం శక్తి టీం టు ఆమదాలవలస సర్కిల్ ఇంచార్జ్ తమ్మినేని అమ్మాజి, ఆమదాలవలస మున్సిపాలిటీ చింతాడ గ్రామ మహిళలకు శక్తి యాప్ ఏ విధంగా ఉపయోగ పడుతుంది దాన్ని డౌన్లోడ్ చేసుకోవడం గురించి,మహిళలకు ఏ విధమైన చట్టాలు మన గవర్నమెంట్ తీసుకువచ్చింది మరియు ఈ యాప్ నందు గల అన్ని రకాల హెల్ప్ లైన్ నెంబర్లు 112,1091,101,1073,1972,1930,1098,108గురించి, డ్రగ్స్ మహమ్మారి నుండి యూత్ ను కాపాడు కోవటం కోసం 112 నెంబర్ గురించి, పోక్సోచట్టం గురించి, మానవ అక్రమ రవాణా గురించి వివరిస్తూ అవేర్నెస్ మీటింగ్ నిర్వహించడం అయినది ఈ కార్యక్రమంలో ఆముదాలవలస శక్తి టీమ్ ఇంచార్జి ఉమెన్ హెడ్ కానిస్టేబుల్ తమ్మినేని అమ్మాజీ, ఆ గ్రామ డ్వాక్రా వివో,మహిళలు పాల్గొన్నారు

# 72వార్డు అధ్యక్షులు పోగిరి హరీష్ కు అభినందన



**గాజువాక , ఏప్రిల్ 18 (మనసులో మాట) :** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 72వ వార్డు అధ్యక్షునిగా నియమితులైన పోగిరి హరీష్ ఈ రోజు గాజువాక నియోజకవర్గం సమన్వయకర్త తిప్పల శ్రీనివాస దేవన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలుసుకొని తనని వార్డు అధ్యక్షునిగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్టుపూడి పరదేశి, పోగిరి ఉమామహేశ్వర రావు, పల్లా చిన్నతల్లి, ధర్మాల శ్రీను, ఎస్ఎండీ గౌస్, జీలకర్ర నాగేంద్ర, గొందేసి వెంకటరమణ రెడ్డి, గంగులూరి రోజారాణి, పల్లా పెంటారావు, పోగిరి ధనలక్ష్మి, క్రిష్ణ, దేవి, అపూర్వ, సత్యవతి, కొసిరెడ్డి గణేష్, పటేల్, నరపిన్ని హరీష్, అఖిల్, పైలా ప్రదీప్, రావెల్ల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు అన్యాయం చేసే పార్టీ చరిత్ర హీనులుగా మిగిలిపోతారు : ఆడారి మంజు



**మునగపాక , ఏప్రిల్ 18 (మనసులో మాట) :** మహిళా బిల్లు ఆమోదం పొంద కుండా అడ్డుకున్న కాంగ్రెస్ పార్టీ దాని మిత్రపక్షాలు చరిత్రలో చరిత్ర హీనులుగా గా మిగిలిపోతారని జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆడారి మంజు ఆక్షేపించారు. మునగపాక లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ చట్టసభల్లో మహిళ లకు ప్రాతినిధ్యం పెరిగే విధంగా బిజెపి లోక్సభలో బిల్లు ప్రవేశపెడితే ఆ బిల్లును అడ్డుకొని మహిళలోకానికి తీరని అన్యాయం చేశారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. 1996 నుండి నాలుగు పర్యాయాలు మహిళా బిల్లు లోక్సభలో ప్రవేశపెడితే ప్రతిసారి కాంగ్రెస్ పార్టీ ఆ బిల్లును అడ్డుకొని మహిళలకు తీరని ద్రోహం చేశారని ఆమె అన్నారు. ఈ విషయమై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళా లోకాన్ని చైతన్యం చేయడానికి దేశవ్యాప్తంగా ఉద్యమం చేపడతానని మహిళలకు అండగా ఉంటానని భరోసా ఇవ్వడం ఎంతో ఆనందంగా ఉందని , రాబోవు రోజుల్లో ఎన్డీఏ కూటమి మరిన్ని సీట్లు పెంచుకొని మహిళా బిల్లును ఆమోదం పొందే విధంగా కృషి చేస్తుందని మంజు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

# 66 వార్డు లో జీవీఎంసీ అధికారులు ఆకస్మిక పర్యటన



**గాజువాక , ఏప్రిల్ 18 (మనసులో మాట) :** 66 వార్డులో ఇంద్ర కాలనీ, అజిమాబాద్, సీతారాం నగర్, కనితి రోడ్డు మెయిన్ రోడ్డు లో ఉదయం 7 గంటలకు జీవీఎంసీ అధికారులు సచివాలయం సిబ్బందితో కలిసి( ఏ డి సి ) నల్లనయ్య గారు,( ఏ ఎమ్ హెచ్ ఓ )కిరణ్ , వార్డు తెలుగుదేశం అధ్యక్షులు, గోమడవాసు, వార్డు మైనార్టీ అధ్యక్షులు మొహమ్మద్ బాషా, జిల్లా నాయకులు, రతన్ కాంత్, మైనార్టీ నాయకులు షబ్బీర్ లు వార్డులో సమస్యలపై ఇంటింటికి వెళ్లి పరిశీలించారు. భవిష్యత్తులో స్మార్ట్ వార్డ్ కింద 66 వార్డ్ ని చూడాలి అందుకు ప్రతి కాలువలు గాని పెద్ద గడ్డలు గాని, త్వరలో ర్యాంపు వేయటం జరుగు తుంది, అలాగే కనితి రోడ్ లో వజ్ర కాంప్లెక్స్ ఎదురుగా వర్షం పడితే వచ్చే సమస్యను (ఏ డి సి) కి వివరించారు. జరిగింది, త్వరలో ఒక పరిష్కారం చూపెడతాం అన్నారు. పార్టీ నాయకులు, సచివాలయం సిబ్బంది, జీవీఎంసీ అధికారులు,కలిసి భవిష్యత్తులో 66వ వార్డ్ ని స్మార్ట్ వార్డ్ కింద తీర్చిదిద్దడానికి చర్యలు తీసుకుంటానని, అధికారులు తెలిపారు. వార్డ్ లోకి వచ్చిన ( ఏ డి సి )నల్లనయ్య కు,ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేశారు.

# నెల్లిమర్ల పేదల 'సొంతింటి' కల అడియాశేనా ?

**- 1400 వందల మందికి పట్టాలిచ్చితిరి -స్థలాలు అప్పగించడం మరిచితిరి - ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషించాలి**



**నెల్లిమర్ల , ఏప్రిల్ 18 (మనసులో మాట) :** "చేతిలో పట్టా ఉంది.. కానీ కళ్ళ ముందు భూమి లేదు. ఐదేళ్లు గడిచినా అంగుళం స్థలం దక్కలేదు." – ఇది నెల్లిమర్ల నగర పంచాయతీ పరిధిలోని సుమారు 1400 మంది లబ్ధిదారుల ఆవేదన. పాలకులు మారుతున్నా, పేదల తలరాతలు మాత్రం మారడం లేదని స్థానికులు కన్నీరుమున్నీరవుతున్నారు.

**కొండపై నివాసమా? లబ్ధిదారుల సంచలన నిర్ణయం**

గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో నెల్లిమర్లలో 1400 మందికి పైగా లబ్ధిదారులను గుర్తించి పట్టాలు పంపిణీ చేశారు. అయితే, ఆ స్థలాలను నివాసయోగ్యం కాని కొండ ప్రాంతంలో కేటాయించడం వివాదానికి దారితీసింది. మౌలిక సదుపాయాల కల్పనకు అవకాశం లేకపోవడం, భద్రతా పరమైన ఇబ్బందుల దృష్ట్యా లబ్ధిదారులందరూ ఏకగ్రీవంగా ఆ స్థలాలను తిరస్కరించారు.

**62 మందికి మాత్రమే 'గృహ యోగం' మిగిలిన వారి మాటేమిటి?**

మొత్తం లబ్ధిదారుల్లో కేవలం 62 మందికి మాత్రమే మండల పరిషత్ కార్యాలయం సమీపంలో పంప్ హౌస్ వెనకాల ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి ఇచ్చారు. మిగిలిన 1400 మంది పరిస్థితి 'కాగితాలకే పరిమితం' అన్న చందంగా మారింది. గత ఐదేళ్లుగా కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా అధికారుల నుంచి సరైన స్పందన లేదని వారు వాపోతున్నారు.

**అందుబాటులో భూమి.. అడ్డుపడుతున్న అశ్రద్ధ!**

లబ్ధిదారులు సూచిస్తున్న ప్రత్యామ్నాయాలు పరిశీలిస్తే అధికారుల ఉదాసీనత స్పష్టమవుతోంది: పూడమ్మ వనం మిగులు భూమి: సర్వే నెంబర్ 316లో సుమారు 45 ఎకరాల ప్రభుత్వ భూమి అందుబాటులో ఉంది. ఇక్కడ స్థలాలు కేటాయిస్తే తమ సమస్య తీరుతుందని లబ్ధిదారులు కోరుతున్నారు. గతంలో మాజీ ఎమ్మెల్యే ఇచ్చిన హామీ ఎన్నికల వల్ల ఆగిపోయింది.

**అటవీశాఖ భూమి మార్పిడి:**

చంద్రబాబు నాయుడు కాలనీ ఉత్తరం వైపు ఉన్న అటవీశాఖ భూమిని ఇళ్ల కోసం తీసుకుని, దానికి బదులుగా వేరే చోట ప్రభుత్వ భూమిని అటవీశాఖకు అప్పగించే వెసులుబాటు ఉన్నా అధికారులు చొరవ చూపడం లేదు.

**భూ కబ్జాలపై ఉన్న శ్రద్ధ.. పేదలపై లేదా?**

"నగర పంచాయతీ పరిధిలో విలువైన భూములు అక్రమార్కుల పాలవుతున్నాయి. అక్రమార్కులు ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్నా మౌనంగా ఉండే యంత్రాంగం, నిరుపేదలకు చిన్న గూడు కల్పించడంలో ఎందుకు జాప్యం చేస్తోంది?" అని స్థానికులు సూటిగా ప్రశ్నిస్తున్నారు.

**కూటమి ప్రభుత్వంపై గంపెడు ఆశలు**

రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న ఎన్డీయే కూటమి ప్రభుత్వంపై నెల్లిమర్ల వాసులు కొండంత ఆశలు పెట్టుకున్నారు. "ప్రస్తుత ఎమ్మెల్యే లోకం నాగమాధవి స్పందించి, పూడమ్మ వనం వద్ద ఉన్న 45 ఎకరాల భూమిని తక్షణమే సర్వే చేయాలని లేదా అటవీశాఖ భూమిలో అర్హులైన 1400 కుటుంబాలకు ఇళ్ల స్థలాలు కేటాయించి, మా సొంతింటి కల నెరవేర్చాలని కోరుతున్నారు. ఏళ్ల తరబడి పట్టాలు పట్టుకుని ఎదురుచూస్తున్న ఈ పేదల గోడును ప్రభుత్వం ఇప్పటికైనా ఆలకించి, క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టాలని నెల్లిమర్ల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# జలధారా – జలహారతి డ్రైవ్‌తో నీటి వనరుల పునరుద్ధరణ



**రాంబిల్లి , ఏప్రిల్ 18 (మనసులో మాట) :** రాంబిల్లి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న "స్వర్ణ ఆంధ్ర -- స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా, ఏప్రిల్ నెల థీమ్‌గా ప్రకటించిన "జలధారా– జలహారతి" ప్రత్యేక డ్రైవ్‌ను అనకాపల్లి జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామ పంచాయతీలలో నీటి వనరుల సంరక్షణ, శుభ్రత, పునరుద్ధరణ చర్యలు చేపట్టారు. చెరువులు, కుంటలు, కాలువలను శుభ్రపరచడం, మురుగును తొలగించడం, వర్షపు నీటి సంగ్రహణకు అవసరమైన చర్యలు చేపట్టారు. ఈ డ్రైవ్‌లో భాగంగా గ్రామ ప్రజలు, మహిళా సంఘాలు, యువజన సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, పంచాయతీ రాజ్ శాఖ సిబ్బంది చురుకుగా పాల్గొన్నారు. ప్రజల్లో నీటి సంరక్షణపై అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు. ఎలమంచిలి నియోజకవర్గం, రాంబిల్లి మండలం కిష్టపాలెం గ్రామంలోని చెరువు వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్వయంగా మట్టి తట్ట మోస్తూ అందర్నీ ఆకట్టుకున్నారు. "జిల్లా కలెక్టర్‌గా కాకుండా మీలో ఒకరిని, మీ సేవకురాలిని" అని పేర్కొంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీడీ డ్వామా, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి, ఇరిగేషన్ శాఖ అధికారులు, జిల్లా రవాణా అధికారి, ఎంఆర్ఓ, ఎంపీడీఓలు, ఇతర మండల, గ్రామ స్థాయి అధికారులు పాల్గొన్నారు. ప్రతి ఇంటిలో వర్షపు నీటి సేకరణను ప్రోత్సహిస్తూ, నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ 100 రోజుల ప్రత్యేక డ్రైవ్ ద్వారా జిల్లాలో పలు నీటి వనరులు పునరుద్ధరించబడి, పరిశుభ్రతతో పాటు నీటి నిల్వ సామర్థ్యం గణనీయంగా పెరుగుతుందని అధికారులు తెలిపారు. దీనివల్ల గ్రామీణ ప్రాంతాల్లో భూగర్భ జలాల స్థాయి పెరగడానికి ఈ కార్యక్రమం దోహదం చేస్తుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా "స్వర్ణ ఆంధ్ర -- స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా అమలు చేస్తూ, పరిశుభ్రత మరియు నీటి సంరక్షణలో అనకాపల్లి జిల్లా ముందంజలో నిలిచేలా కృషి చేస్తామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువకులు, అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## అరకులోయ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జలధర-జల హారతి స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం



**అరకులోయ , ఏప్రిల్ 18 (మనసులో మాట) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు అరకులోయప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఆంధ్రజలధార -జల హారతి కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ పట్టాసి చలపతిరావు నేతృత్వంలో స్వచ్ఛఆంధ్ర -స్వర్ణ ఆంధ్ర కోఆర్డినేటర్ బాలరాజు మరియు సంధ్య ఆధ్వర్యంలో జలధార జలహారతి నీటిని సంరక్షించే విధానము నీటి కుంటల ఏర్పాటు వేసవిలో నీటి వినియోగము గూర్చి అవగాహన కార్యక్రమాన్ని విద్యార్థులచే ఎస్సే రైటింగ్ అవగాహన ర్యాలీ నిర్వహించడంజరిగిందన్నారు. కళాశాలలో రైన్ వాటర్ సిస్టం వినియోగం విద్యార్థులకు సరైన అవగాహన తరగతులను ఏర్పాటుచేయడం జరిగినదన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా గృహాల్లో అలాగే గ్రామాల్లో నీటి దుర్వినియోగం ని తగ్గించి భూమినీటివనరులనుపెంపొందించే చర్యలు చేపట్టాలని ప్రతి ఒక్కరు కూడా కావలసినంత నీటిని పట్టుకొని కులాయి నాళాలను సరైన పద్ధతిలో ఆపాలని నీటి దుర్వినియోగాన్ని తగ్గించాలని ప్రతి ఒక్కరూ వాడిన నీటిని సరైన రీతిలో పునరుత్పత్తి చేసే విధంగా ప్రతి ఒక్కరు ఇంకుడు వింతలను ప్రతి గృహంలో గ్రామాల్లో పెట్టాలని ప్రిన్సిపల్ వివరించారు. అలాగే అనవసరంగా విద్యుత్ ని దుర్వినియోగం చేయక అవసరంలేని గదులలో స్విచ్ ఆఫ్ చేసి ఫ్యాన్లు లైట్లు బంద్ చేసి ఇంధన ఉత్పత్తికి వినియోగానికి సహకరించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ప్రతి ఒక్కరూ ప్రతి గృహంలో ఒక గంట సేపు విద్యుత్ని ఆదా చేయడం ద్వారా ఎంతో విద్యుత్ శక్తిని మనం ఆదా చేసిన వారు అవుతామని ఈ సందర్భంగా విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్వర్ణఆంధ్ర-స్వచ్ఛఆంధ్రకోఆర్డినేటర్ కె.బాలరాజు, జి.సంధ్య, సుభాన్, స్వర్ణలత, ధర్మారావు, రోజా రాణి, లాలికుమారి, అన్నపూర్ణ,నాగేశ్వరరావు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కొండయ్యవలస సచివాలయం నుజెడ్సీ మనిషా త్రిపాటి అకస్మిక తనిఖీ



**గాజువాక , ఏప్రిల్ 18 (మనసులో మాట) :** జీవీఎంసీ 85 వ వార్డు కొండయ్య వలస స్వర్ణ వార్డు కు అగనంపూడి జెడ్సి మనీషా పాటిల్ ఉదయం 9 గంటలకే వచ్చి అటెండెన్స్ రిజిస్టర్ అడిగి స్టాపు పేర్లు అందర్నీ అడిగారు. డ్యూటీ కి రానివారు ఎక్కడున్నారు అని ఫోన్ చేసికారణం అడిగారు. తరువాత స్వర్ణ వార్డులో రిజిస్టర్ లన్ని చెక్ చేయడం జరిగినది. 20 25 సంవత్సరం జనవరి నెలలో రికార్డ్స్ చెక్ చేశారు ఇదే చేయడం అని అన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఆదేశించిన సూచనలు ప్రజలకు అందుబాటులో తీసుకురాడానికి సిబ్బంది క్రమశిక్షణ అంకితభావంతో పనిచేయాలని అన్నారు. సిబ్బంది పనితీరు పై సంతృప్తి చెందారు. వర్కింగ్ అవర్స్ లో విద్యుత్తు మెయిన్ పెట్టుకోవడం వల్ల విద్యుత్తు లేకపోవడంతో చాలా పనులు చేసుకోవడానికి ఇబ్బంది కలుగుతుందని సెలవు దినాల్లో మైంటేనేన్స్ పనులు పెట్టాలని విద్యుత్ అధికారులకు చెప్పడం జరిగింది. ఏ డి సి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ స్వర్ణ వార్డులు కార్యాలయాలు ఆఫీసు సిబ్బందికి ప్రజలకి అసౌకర్యంగా ఉన్నాయి సౌకర్యంగా ఉన్న ప్రాంతా నికి మార్చాలని కోరారు.

కొన్ని స్వర్ణ వార్డు కార్యాలయంలో సిబ్బంది సంబంధించిన కార్యకర్తలు లేకపోవడం వల్ల పనులు జాప్యంగా జరుగుతున్నాయి అని అన్నారు. సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు వడ్డాది శ్రీనివాస్ రావు, అగనం పూడి ఏపీ ఈపీడీసీఎల్ లైన్ ఇన్స్పెక్టర్ తమరాని శ్రీనివాసరావు, ఆర్ఐ ఎం శేఖర్ బాబు, కొండయ్య వలస స్వర్ణ వార్డు సిబ్బంది అడ్మిన్ ఎం కోమలపాల్గొన్నారు.

# గిరిజన మహిళపై నాటు తుపాకీతో కాల్పులు పరిస్థితి విషమం



**అరకులోయ , ఏప్రిల్ 18 (మనసులో మాట) :** అరకులోయ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో గల డొంబ్రిగూడ మండలం పోతంగి పంచాయితీ విజమరవలస గ్రామంలో గిరిజన మహిళపై నాటు తుపాకితో కాల్పులు జరపడం కలకాలం రేపింది. వివరాల్లోకి వెళితే అల్లూరి సీతారామరాజు జిల్లా దుంబ్రిగూడ మండల కేంద్రం సమీపంలో గల పోతంగి పంచాయితీ బిజమరవలస గ్రామంలో శనివారం కొండపోడు భూమిని కిల్లో బీమల(60) కుమార్తె కిలో శిరీష తో కలిసి కాపీ తోటలో సదును చేస్తుండగా వరసకు బాబాయ్ కిల్లో లక్ష్మణ్(36) హఠాత్తుగా తోటకు వచ్చి భీమలపై నాటి తుపాకీతో కాల్పులు జరిపాడని కుమార్తె శిరీష తెలిపారు. గతంలో కూడా కిల్లో లక్ష్మణ్ మా కుటుంబం పై అనేకమార్లు దాడి చేశాడని భీమల, కుమార్తె శిరీష తెలియజేశారు. ఎన్నో సంవత్సరాల నుండి ఆ పోడుభూమి మాదేనని తండ్రి జీవించి ఉన్నప్పుడు నుంచి కాఫీ తోటలు సాగు చేసి జీవనం సాగిస్తున్నామని శిరీష వివరించారు. తండ్రి మరణించిన తర్వాత చిన్నపిల్లలు కావడంతో గొడవలు వస్తాయని భయంతో కొద్ది కాలము సాగు చేయడం ఆపివేశామని మేము పెద్దదయ్యాక మా సొంత భూమి తోటలో మళ్లీ సాగు చేయడం మొదలు పెట్టామని అయితే కిల్లో లక్ష్మణ్ ఇది నా పోడు భూమి తోట అంటూ అనేకమార్లు గొడవలుచేసేవాడనివివరించారు. మా ఇంటికి వెళ్లాలంటేనే భయమేసేదని అయితే బహిరంగంగానే నాటి తుపాకితో తిరిగే వాడని అయితేశనివారం నాడు అదే పని చేశాడని భీమల, శిరీష తెలిపారు. ఈ సంఘటనపై దుంబ్రిగూడ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తుచేపట్టారు. అల్లూరి సీతారామరాజు జిల్లా,దుంబ్రిగూడ మండల కేంద్రంలోని పోతంగి పంచాయతీ, బిజమరవలస గ్రామంలో శనివారం భూమి చదును చేస్తున్న సమయంలో ఒక వృద్ధ మహిళపై ఆమె బాబాయి నాటు తుపాకీతో దాడి చేశాడని ఆమె కూతురు ఆరోపించారు. స్థానికులైన కిల్లో బీమాల (60) మరియు ఆమె కూతురు కిల్లో శిరీష తమ కాఫీ తోటలో భూమి చదును చేస్తుండగా, ఆమె బాబాయి కిల్లో లక్ష్మణ్ హఠాత్తుగా వచ్చి మా అమ్మ బీమాలపై నాటు తుపాకీతో దాడి చేశాడని శిరీష తెలిపారు. ఇంతకు ముందు నుంచి కూడా లక్ష్మణ్ తన కుటుంబం మీద అనేక దాడులు చేశాడని బీమాల ఆరోపించారు. ఈ భూమి తమదేనని, తండ్రి బతికున్నప్పుడు నుంచి వారు కాఫీ తోటల్లో సాగు చేసి జీవనం సాగిస్తున్నారని శిరీష వివరించారు. తండ్రి చనిపోయిన తర్వాత పిల్లలు చిన్నవాళ్లు కావడంతో గొడవలు వస్తాయన్న భయంతో సాగు ఆపేశారు. పిల్లలు పెరిగాక మళ్లీ తోటలో సాగు చేయడం మొదలుపెట్టగా లక్ష్మణ్ ఇది నా తోట అంటూ గొడవలు చేస్తున్నారని ఆయన చెప్పారు. ఇప్పుడు మా ఇంటికి వెళ్లాలంటేనే భయం వేస్తోంది. పబ్లిక్‌లో నాటు తుపాకీతో తిరుగుతున్నాడు. ఊర్లో మమ్మల్ని ఉంచుతారో లేదో కూడా తెలియడం లేదు. చంపడానికి కూడా ప్రయత్నిస్తున్నారు అని శిరీష ఆందోళన వ్యక్తం చేశారు. తండ్రి చనిపోయిన తర్వాత నుంచి తల్లి బీమాలే కుటుంబాన్ని చూసుకుంటున్నారని, పిల్లలు చిన్నవాళ్లు కావడంతో వారికి ఎలాంటి రక్షణ లేదని కుటుంబం తెలిపింది. ప్రస్తుతం వారు భయాందోళనల్లో ఉన్నట్లు ఆమె చెప్పారు.

## అరకులోయలో ఘనంగా స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర



**అరకులోయ , ఏప్రిల్ 18 (మనసులో మాట) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర మూడవ శనివారం లో నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా అరకులోయలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ అరకులోయ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి సియ్యారి దొన్నుదొర ప్రారంభించారు. అనంతరం ర్యాలీగా రైల్వే స్టేషన్ వరకు వెళ్లి తదుపరి మానవహారాన్ని ఏర్పాటు చేసి స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పాఠశాల పిల్లలు,మహిళల తో పాటు గ్రామస్తులు, అధికారులు ఉపాధ్యాయులు, కూటమి పార్టీకి చెందిన నాయకులు కార్యకర్తలు యువకుల చేతప్రతిజ్ఞ చేయించారు. పద్మాపురం గ్రామపంచాయతీ పరిధిలో గల యెండపల్లివలస బస్టాప్ వద్ద చలివేంద్రాన్ని ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ అరకు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ సియ్యారి దొన్నుదొర ప్రారంభించారు . ఈకార్యక్రమంలో ఎంపీడీవో వీసం ప్రసాద్, ఎమ్మార్వో కె.కుమారస్వామి, ఎస్సై టి మల్లేశ్వరరావు, ఈ ఓ పి ఆర్ డి వో సత్యనారాయణ,సి వి ఏ పి యంగ్ ప్రొఫెషనల్ శ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్ లక్ష్మి, మండల పార్టీనాయకులు,మరియుపంచాయతీ కార్యదర్శి పాత్రుడు తదితరులుపాల్గొన్నారు.

## త్రాగు నీటి బోర్లు వద్ద ప్లాట్ ఫామ్ లు నిర్మించాలి



**చీడికాడ , ఏప్రిల్ 18 (మనసులో మాట) :** మండలంలో మంచాల గ్రామంలో త్రాగునీటి బోర్లు వద్ద ప్లాట్ ఫారాలు నిర్మించాలని గ్రామ వైసీపీ నాయకుడు పాట రమణ ఎంపీడీవోను కోరారు ఆయన శనివారం విలేకరులతో మాట్లాడుతూ మంచాల గ్రామంలో చాలా కాలం నుండి బోరులు ప్లాటుఫారాలు పాడైపోయి మురికి నీరు, వర్షపు నీరుతో కలిషితమైన నీరు ప్రజలు తాగవలసి వస్తుంది, డ్రైనేజీలు కూడా శుభ్రం చేయక, అంటూ వ్యాధులు లాంటి మలేరియా, డెంగీ జ్వరాలు వస్తున్నాయి, ఎన్నో సార్లు పంచాయతీ పాలక వర్గ దృష్టికి తీసుకువెళ్లిన, పంచాయతీ సెక్రటరీకి తెలియపరిచిన పరిష్కారం అవ్వడం లేదు ఎంపీడీవో తక్షణమే పరిశీలించి, త్రాగు నీరు మంచాల గ్రామానికి అందించాలని పాటూరి రమణ కోరారు